ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం★★

Regd. A-369.

ఆంధ్రభూమి చందారేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 5x7 అంగుళాల వరకు కాలం అంగు 18	4-00
కంట్రాక్టు 100 అంగు 12 నెలలకు	„ 3-00
కంపెనీలు టెండర్లు, కోర్టు నోటీసులు	„ 6-00
కంపెనీ అధ్యక్షవ్యాపారాలు	„ 4-00

110730

సంపుటి 3: సంచిక 349 * సికిందరాబాద్ 24-9-1963 మంగళవారం * 6 పేజీలు: 7 నయాపైసలు

పరిపాలన సమర్థవంతంగా సాగడానికి ప్రతి రాష్ట్రంలో ఒక కమిటీ ఏర్పాటు



రైల్వేశాఖ మంత్రిగా నియమితులైన శ్రీ హెచ్. వి. దానవ్వ, పారిశ్రామిక శాఖ స్టేట్ మంత్రిగా నియమితులైన శ్రీ బి. ఆర్. భగత్ ఈ నెల 21వ తేదీనాడు రాష్ట్రపతి భవనంలో ప్రమాణ స్వీకారానంతరం రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూలతో కలసి తీయించుకున్న ఫొటో.

కేంద్ర పార్లమెంటరీబోర్డు ప్రతినిధి ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షునితో పాటు ఏడుగురికి స్థానం

పట్నా, సెప్టెంబరు 23

సాధ్యమైనంత సమర్థవంతంగా పరిపాలనా నిర్వహణ కొనసాగే నిమిత్తం కామరాజ్ పథకంక్రింద ప్రతిరాష్ట్రంలోను ఏడుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు సభ్యుడు శ్రీ యస్. కె. పాటిల్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ కమిటీలో సభ్యులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి మరి ఇద్దరు మంత్రులు పి.సి.సి. అధ్యక్షునితోసహా పార్టీ ప్రతినిధులు ముగ్గురు, కేంద్ర పార్లమెంటరీ సభ్యులొకరు ఉంటారు.

రాష్ట్రాలలో లెజిస్లేచర్ పార్టీ నూతన నాయకులుగా ఎన్నికైనవారికి మంత్రి పదవుల నిర్మాణంలో యథేచ్ఛగా వ్యవహరించే వీలు ఉండబోదని శ్రీ పాటిల్ వివరించారు. మంత్రివర్గ నిర్మాణ విషయంలో కేంద్ర పార్లమెంటరీ బోర్డు వారికి సలహా ఇస్తుందని ఆయన వివరించారు.

కులమంత్రిత్వశాఖల మొదలైన వివాదాస్పదాంశాలపై మంత్రివర్గంలో తమకు స్థానం కావాలనే అభ్యర్థనలను సెంట్రల్ పార్లమెంటరీబోర్డు పరిగణనలోకి తీసుకోలేదని ఆయన స్పష్టీకరించారు.

లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికను పార్లమెంటరీబోర్డు ప్రతినిధిగా పర్యవేక్షించే నిమిత్తం కలకత్తా మేయర్ శ్రీ పాటిల్ నేడిక్కడికి వచ్చారు. ముఖ్యమంత్రి పదవివిరమణ చేయనున్న శ్రీ బిధాన్‌చంద్రరాయ్, తిరుగుబాటు వర్గం నాయకులైన శ్రీ అతుల్య ఘోష్, శ్రీ యస్. యస్. సిన్హా, శ్రీ యస్. యస్. సిన్హా, ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్ తదితరులతో శ్రీ పాటిల్ చర్చలు జరిపారు.

ఏకగ్రీవ ఎన్నికకుగల అవకాశాలను చర్చించే నిమిత్తం వారందరిని నేటి రాత్రి శ్రీ పాటిల్ సమావేశపరచనున్నారు.

లెజిస్లేచర్ కాంగ్రెస్ నాయకుని ఎన్నిక రేపు జరగనవలసి ఉన్నది.

ప్రధానితో పంజాబ్ ముఖ్యమంత్రి కుమారుని సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23 (యు ఎన్, ఐ)

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ కుమారుడు శ్రీమరేందర్ సింగ్ కైరాన్ నేడు ప్రధానితో సమావేశమయారు.

పంజాబ్ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై వీరు చర్చించినట్టు తెలుస్తున్నది.

సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి అరెస్టు

అలహాబాద్, సెప్టెంబర్ 23 పి.టి.ఐ

అఖిలభారత సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రవిరాయ్‌ని రక్షణ నిబంధనల క్రింద నేడు అరెస్టుచేసారు. డాక్టర్ రామమనోహర్ లోహియాను రైలుఎక్కించడానికి అలహాబాద్ స్టేషనుకు వెళ్ళిన సమయంలో ఆయనను అరెస్టుచేశారు.

బీహార్ మంత్రివర్గం రాజీనామా గవర్నర్‌కుసమర్పణ

పాట్నా, సెప్టెంబర్ 23

బీహార్ ముఖ్యమంత్రి పండిట్ బినోదానంద్ ఝా తన మంత్రివర్గం రాజీనామాను నేటి ఉదయం గవర్నరు శ్రీ అయం అవంతిళయంగారు అయ్యంగార్‌కు సమర్పించారు. రాజీనామా సమర్పించినట్టు శ్రీ ఝా తన మంత్రివర్గ సహచరులందరికీ తెలిపారు. కూడా అతరువాత ఆయన గవర్నర్‌ను కలుసుకుని కొత్త కాలం గవర్నర్‌తో గడిపారు. పండిట్ ఝా నేటి ఉదయం తన అధికార నివాసాన్ని కూడా ఖాళీ చేసారు.

నాయకుని ఎన్నికలో పోటీ తప్పని స్థితి

విశేషాలను రేకెత్తించుకొని బీహార్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగే అవకాశం కల్పించ వలసివచ్చిన రాష్ట్ర పార్టీ నాయకులకు తాను సలహా ఇచ్చానని శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు ఇక్కడ అన్నారు.

బీహార్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నికను పర్యవేక్షించే నిమిత్తం కాంగ్రెస్ సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు ప్రతినిధి శ్రీ పాటిల్ ఇక్కడికు వచ్చారు.

మధ్యప్రదేశ్ పార్టీ నాయకుని ఎన్నికలో రాజీకృషి వైఫల్యం

భోపాల్, సెప్టెంబరు 23 (పి. టి. ఐ)

మధ్యప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక విషయంలో ఇరువర్గాల మధ్య నేటి అర్ధరాత్రివరకు గానుకుదగ లేదు. ఇరువర్గాలమధ్య రాజీ సాధించే నిమిత్త ఎ. ఐ. సి. పరిశీలకుడు శ్రీ అగజివన్ రాము పట్టువలపై ఈ చర్చలు రేపు ఉదయానికి వాయిదా పడ్డాయి.

న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, సెప్టెంబర్ 23

డిసెంబర్ వాయిదా	
పోర్టరికము ధర	33—40
ముగింపు ధర	33—38

కాంగ్రెస్ పార్టీ పూర్వపు సిద్ధాంతాలు, కార్యక్రమం కొనసాగింపు తప్ప కామరాజ్ పథకం వేరు కాదు

నగర పత్రికా గోష్ఠిలో శ్రీ గోపాలరెడ్డి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 23

తొలుదొలుత అపోహలేమైనా కలిగినప్పటికీ కామరాజ్ పథకానికి అనుగుణంగా పదవీ త్యాగాన్ని ప్రజలు హర్షిస్తారని కేంద్ర సమాచార ప్రసారశాఖల మాజీమంత్రి శ్రీ బి. గోపాలరెడ్డి నేడిక్కడ అన్నారు.

కేంద్ర మంత్రిపదవి కరమదాపంతరం ప్రథమ విద్యాయంగా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ, కామరాజ్ పథకం గాంధీజీ రూపొందించి అమలు జరిపినసిద్ధాంతాలు, కార్యక్రమాల కొనసాగింపు మాత్రమే అని శ్రీ గోపాలరెడ్డి వివరించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయవాద వృత్తి మొదలైన వాటిమంది వైదొలగడం, యుద్ధసన్నాహాలతో సహకరించే సమస్యపై కాంగ్రెస్ మంత్రివర్గాల రాజీనామాలు ముదలైన కార్యక్రమాల పరిశీలనలోపడ కామరాజ్ పథకమని ఆయన వివరించారు.

కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వంలోని ఉన్నతాధికారం పదవులను త్యాగంచేయడాన్ని, ప్రజాసేవ చేసే నిమిత్తం అధికారాన్ని విడనాడటానికి వారి సంసిద్ధతగా భావించి హర్షించాలని ఆయనఅన్నారు. దానివల్ల మనరాజకీయరంగం కూడా పవిత్రమౌతుందని ఈ పథకం అమలు జరిపి చూడవలసినదని ఆయన అన్నారు.

స్వయంగా తనకు కలిగిన ఫలితం దృష్ట్యా కామరాజ్ పథకంపై వ్యక్తిగత అభిప్రాయం వివరించవలసిందని కోరగా, తొలుదొలుత అది ఒక శాస్త్రపుల్లగా విస్మయం కలిగించినదని ఆయన అన్నారు. 1920లో గాంధీజీ ఇలాంటిదే కొని 18 సంవత్సరాల తరువాతనుండి ప్రభుత్వ విద్యాసంస్థలో విద్యార్థులు పాసికి స్వస్తి చెప్పిన నాట మంది కామరాజ్ అనుసరిస్తున్న విధంగానే నేడు అయకుడు ప్రధాని నెహ్రూ, విలువుసందర్భంలో మరోసారి త్యాగంచేసే మహదవకాశం లభించినట్టుగా వెంటనే తనకుతోచిందని ఆయన వివరించారు.

"నా గతజీవితాన్ని మరణకు తెచ్చుకొంటే 1980 ఉప్పు సత్యాగ్రహాలలోని జట్టులోని వాడిని విజ్ఞప్తికి వస్తుంది. 1940 లో వ్యక్తి సత్యాగ్రహం (మిగతా 6వ పేజీలో)

ఒరిస్సా పార్టీ నాయకుడుగా శ్రీ మిశ్రా ఎన్నిక

భువనేశ్వర్, సెప్టెంబర్ 23 (పి.టి.ఐ)

ఒరిస్సా లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుగా శ్రీ బిరేన్ మిశ్రా నేడు ఎన్నికయ్యారు.

శ్రీ బిరేన్ మిశ్రా ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు.

నేటి పాయంత్రం జరిగిన ఈ ఎన్నిక ఏకగ్రీవంగా నేడు జరిగింది.

శ్రీ మిశ్రా పేరును ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ప్రతిపాదించగా విద్యామంత్రి శ్రీ పి. మోహన్ ప్రధాన్ బలపరిచారు.

కాంగ్రెస్ సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు పరిశీలకునిగా హోజరయిన హోఫిజ్ మహమ్మద్ ఇబ్రాహిమ్ ఈ ఎన్నిక నిర్వహించారు.

శ్రీ బిరేన్ మిశ్రా ఏకగ్రీవంగాఎన్నికయినట్టు హోఫిజ్ మహమ్మద్ ఇబ్రాహిమ్ ప్రకటించగానే సభ్యులు మేజ్లు కరతాళ ధ్వనులు చేసారు.

పార్టీ నాయకుని ఎన్నికకు పోటీ చేయ సంకల్పించిన శ్రీయుతులు బిరేన్ మిశ్రా సచిత్ర మోహన్ ప్రధాన్‌ల బలాబలాలను రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా హోఫిజ్ మహమ్మద్ ఇబ్రాహిమ్ గ్రహించారు.

లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మొత్తం 85 మందలోనూ 68 మంది శ్రీ మిశ్రాకు అనుకూలంగానూ మిగతా 16 మంది శ్రీ ప్రధాన్‌కు అనుకూలంగానూ ఓటు చేసినట్టు తెలుస్తున్నది. ఇద్దరు సభ్యులు మాత్రం ఈ సమావేశానికి హాజరు కాలేదు.

అభ్యర్థుల బలాబలాలను అంచనా వేసిన అనంతరం శ్రీ మిశ్రా పేరును ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ ప్రతిపాదించారు.

ఈ ఎన్నిక అనంతరం పార్టీ రహస్య సమావేశంలో శ్రీయుతులు పట్నాయక్ విజయకుమార్ పాణి, హాఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిమ్, మిశ్రా ప్రధాన్ ప్రసంగించారు.

ఈ నాయకులు ఏమి మాట్లాడినదీ పత్రికా విలేకరులకుల తెలపడానికి లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి నిరాకరించారు.

విమానాశ్రయంలో ఘనస్వాగతం

కేంద్ర ప్రభుత్వం సమాచార ప్రసార శాఖల మాజీమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఢిల్లీనుండి నేడు ఇక్కడికి రాగా లేగంపేట విమానాశ్రయంవద్ద ఆయనకు మహోత్సాహంతో స్వాగతం చెప్పారు.

కేంద్రమంత్రి పదవిని పరిత్యజించిన తరువాత శ్రీ గోపాలరెడ్డి స్వరాష్ట్ర రాజధానికి రావడం ఇదే తొలిసారి.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, మంత్రివర్గ సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొట్టాపాటి బ్రహ్మయ్య, అన్ని వర్గాలకు చెందిన కాంగ్రెసు నాయకులు శ్రీ గోపాలరెడ్డికి స్వాగతం చెప్పారు.

మదరాసుకు వెళ్ళుతూ లేగంపేట విమానాశ్రయంలో కొంతసేపు ఆగిన మదరాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్‌కు కూడా పుష్పమాలాలంకృతులయారు.

వర్గ భేదాలతో నిమిత్తం లేకుండా అన్ని వర్గాల కాంగ్రెస్ వాదులు శ్రీ గోపాలరెడ్డికి స్వాగతం చెప్పడానికి ఒకచోట చేరడం రాష్ట్రంలో పార్టీ భవిష్యత్తుకు శుభసూచకమని ఒక కాంగ్రెస్ నాయకుడు వ్యాఖ్యానించారు.

విమానాశ్రయంవద్ద కాంగ్రెస్ నేతలు సమర్పించిన గౌరవ వందనం స్వీకరించిన తరువాత చాలామంది శ్రీ గోపాలరెడ్డికి పుష్పమాలలు సమర్పించారు.

శ్రీ గోపాలరెడ్డి నేడు సాయంత్రం ప్రముఖ కాంగ్రెస్ వాదుల సమావేశంలో ప్రసంగిస్తారు. రేపు సాయంత్రం గాంధీభవనంలో జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు.

బంగారం కంట్రోల్ అడ్మినిస్ట్రేటర్ గా శ్రీ బెనర్జి నియామకం

సగల మార్పిడికి సంబంధించిన నిబంధనల ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (యు. ఎన్. ఐ)

బంగారం కంట్రోల్ అడ్మిని స్ట్రేటర్ గా కేంద్ర రెవెన్యూ బోర్డు సభ్యుడైన శ్రీ బి. ఎన్. బెనర్జిని నియమించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నేడొక ప్రకటన చేసినది.

శ్రీ కోటక్ నాయకత్వంలో పని చేస్తుండిన బంగారం కంట్రోల్ బోర్డు నేటితో రద్దయినది.

శ్రీ బెనర్జి రెవెన్యూ బోర్డులో సభ్యుడుగా, శ్రీ బెనర్జి తమ ఇతర బాధ్యతలను ఇకముందు కూడా నిర్వహిస్తూనే ఉంటారు.

గత వారం పార్లమెంటులో బంగారం కంట్రోల్ విధానంపై ఒక ప్రకటన చేస్తూ ఆర్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి కంట్రోల్ బోర్డునురద్దుచేస్తున్నట్టు ప్రకటించారు. ఆర్థికశాఖ రెవెన్యూవిభాగంలో అడ్మినిస్ట్రేటర్ ను నియమిస్తున్నట్టు ప్రకటించినసంగతి పాఠకులకు విదితమే.

రక్షణ చట్టంలో కొత్త అధ్యాయం

14 క్యారట్లకు మించిన వన్నెకల బంగారంలో నగలను అదే మేలిమికల అభరణాలుచేయడానికిస్వేచ్ఛగా వీలేనే స్వర్ణకారులకు లైసెన్సులిచ్చే విషయానికి సంబంధించిన నిబంధనలు కూడా ఆంధ్రభూమి పత్రికా ప్రకటనలో ఉన్నాయి.

1948 సంవత్సరపు భారత రక్షణ చట్టానికు నిబంధనలలో బంగారం మరియు ఉత్తర్వుకు సంబంధించి ఒక అధ్యాయాన్ని చేర్చారు.

ఈ నిబంధనలలో ఇదివరకు పనిచేస్తూ ఉన్నట్టుగా లైసెన్సు పొందకుండా ఎటువంటి పరిమాణంలోనైనా స్వర్ణకారులకు సర్టిఫికెట్టు ఇవ్వడానికి వీలుంటుంది. 1963 సంవత్సరం జూలై 31వ తేదీనాడు లేదా అంతకు ముందు మరామ్మత్తుపని చేసినట్టు ఒక సర్టిఫికెట్టు పొందచ్చునని ఈ నగల మార్పిడి వ్యాపారాన్ని కొనసాగించడానికి వారికి అనుమతి ఇవ్వబడుతుంది.

ఈ విధంగా సర్టిఫికెట్ పొందిన స్వర్ణకారులకు వర్తకులు, బంగారం శుద్ధి చేసే పారిశ్రామికులు కానటువంటి వ్యక్తుల వద్దనుండి తొలి మేలిమి బంగారు కాత్తనగలు తయారుచేయడానికి మాత్రమే 14 క్యారట్ల వన్నెకు మించిన మేలిమికల బంగారాన్ని స్వీకరించడానికి అనుమతి లభిస్తుంది.

కొత్తనగలలో బంగారం పరిమాణం కాని, వన్నెకాని పాతనగలలో ఉన్నదానికన్న ఎటువంటి పరిస్థితిలోనుమించడానికి వీలులేదని నివరించిన నిబంధన స్పష్టపరుస్తున్నది.

ఫారాల సరఫరాఏర్పాట్లు

దరఖాస్తు ఫారాలు, సర్టిఫికెట్లను అమ్మడానికి పంపిణీ చేయడానికి ఏర్పాట్లు విడిగా జరుగుతున్నాయని ఆ ప్రకటన తెలుపుతున్నది.

స్వర్ణకారులకు తక్షణ సహాయం కల్పించడానికిగాను స్వర్ణకారుల దరఖాస్తులు పరిశీలన జరిగి వారికి సర్టిఫికెట్టు జారీచేసే దరిమిలాను కొత్త నగలు చేయడానికి వారికి అనుమతి ఇవ్వబడినది.

ఈ మార్పిడి పని కొనసాగించడానికి వీలుగా ప్రతి సర్టిఫికెట్ పొందిన స్వర్ణకారుని స్వాధీనంలో ఒక సమయంలో వందగ్రాముల గరిష్ఠ పరిమితి మేరకు పాత నగలలో నుండి తీసిన శుద్ధమైన బంగారం ఉండడానికి అనుమతి ఇవ్వబడినది.

సమితి నుండి దక్షిణాఫ్రికా బహిష్కరణ సముచితం

ప్రతిపాదనకు ఇండియా అనుకూలంగా వోటు చేయగలదని శ్రీ విజయలక్ష్మి పండిత్ స్పష్టీకరణ

న్యూయార్క్, సెప్టెంబర్ 23 (పిటిఐ)

జనరల్ అసెంబ్లీలో దక్షిణాఫ్రికా ప్రస్తావన వచ్చే పక్షంలో సమితి నుండి ఆదేశం బహిష్కరణకు అనుకూలంగా ఇండియా వోటు చేయగలదని భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీమతి విజయలక్ష్మిపండిత్ నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

రేడియో గోష్ఠిలో ప్రసంగిస్తూసమితి నుండి దక్షిణాఫ్రికా బహిష్కరణ, కమ్యూనిస్టు చైనాకు ప్రాతినిధ్యసమస్యలపై ఇండియా పైఖరిలో అంతర్యుద్ధమేమీ లేదని సమితి నిబంధనావళినిఈ విషయాలలో ఇండియా తూచ తప్పకుండా పాటిస్తున్నదని ఆయన అన్నారు.

చైనాకు సంబంధించిన చెక్కు సమస్యలు సమితిలో ప్రస్తావితమైనప్పుడు అభిశంసించడానికి చర్చలకు కాని వీలుండడంలేదు గనుక ఆ దేశానికి ప్రాతినిధ్యం ఉండాలని ఆమె అన్నారు.

సహకార సంఘాలద్వారా తక్కావీ రుణాల పంపిణీ

దశలవారీగా ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (యు. యస్. ఐ)

రైతులకు తక్కావీ రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని క్రమేణా దశల వారీగా సహకార సంఘాల ద్వారా నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు నేడు వెలువడిన ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

మూడు మండి అయిదు సంవత్సరాలలోపల తక్కావీ ఋణాలపంపిణీ బాధ్యతలను సహకార సంఘాలు స్వీకరించడం సాధ్యం కావచ్చు. వ్యవసాయ దారులకు భూమిని అభివృద్ధి పరచడానికి, ఉత్పత్తిని అధికం చేయడానికి రుణసౌకర్యాలు కలిగించడానికి సహకార సంఘాలే సాధనాలుగా ఉంటాయి. ఋణాలకు తగు హామీలేని పరిస్థితిలో సహకార సంఘాలు ఋణం మంజూరు చేయజాలవన్నదు మాత్రం ప్రభుత్వమే వ్యయంగా తక్కావీ రుణాలు మంజూరు చేస్తుంది.

సహకార వ్యవస్థ గట్టిపుంజాలుపై ఏర్పడిఉన్న రాష్ట్రాలు మహారాష్ట్ర, గుజరాత్‌లలోనట్టుకు వెంటనే ఈ విధానాన్ని అమలుపరచవచ్చు. కాని, సహకార ఉద్యమం అత్యంత బలహీనదశలో ఉన్న అస్సాం, బీహార్ వంటి రాష్ట్రాలలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టడం ఇప్పట్లో సాధ్యంకాదు.

తక్కావీ రుణాల పంపిణీ బాధ్యతలను సహకార సంఘాలకు అప్పగించడంలో వ్యవసాయాభివృద్ధిని సాధించే విధంగామాత్రమే చూడాలని కేంద్ర సహకార అభివృద్ధి వ్యవసాయ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెటులలో తక్కావీ రుణాలకు వేరు ప్రత్యేకంగా కేటాయించి ఉంచడం పూర్వం మాదిరిగానే కొనసాగవలసినదేనని కేంద్ర మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాన్నికోరింది.

రాష్ట్ర ప్రభుత్వాలు తక్కావీ రుణాలకోసం మంజూరుచేసే మొత్తాలు సహకార సంఘాలకు కేటాయించాలని కూడా కేంద్ర మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

భూమి తనఖా బ్యాంకులు కట్టుదిట్టంగా ఉన్నచోట వాటిద్వారానే దీర్ఘకాలిక పద్ధతిపై తక్కావీరుణాలు ఇవ్వవచ్చునని కూడా కేంద్ర మంత్రిత్వశాఖ సూచించింది.

ఉదాహరణకు మదరాసు, ఆంధ్రప్రదేశ్, మైసూర్, మహారాష్ట్ర, గుజరాత్‌లలో భూమి తనఖా బ్యాంకుల ద్వారానే తక్కావీరుణాలు పంపిణీ చేయవలసి ఉంటుంది

ఇట్టిదుర్లేదిన ప్రత్యేక పరిస్థితులలో తక్కావీరుణాలు పంపిణీ చేసే బాధ్యత సహకారసంఘాలపైన ఉండదు ప్రభుత్వమే ఆ బాధ్యత వహిస్తుంది

సహకార సంఘాలు అటే, తక్కావీ రుణాలపై వడ్డీ విధమైన ఉమ్మడిరేటును ఎట్టి పరిస్థితులలో కేటాయించడానికి మించకుండా చూడవలసిందని కూడా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది.

శ్రీమతి సుచేత ఎన్నిక పట్ల కాంగ్రెస్ అధ్యక్షుని హర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ఎ. ఎస్. ఎస్)

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ దరం సంజీవయ్య న్యూఢిల్లీలో నేడు విమానంలో బయలుదేరుతూ శ్రీ సి. బి. గుప్తా యు. పి. ముఖ్యమంత్రి పదవికి శ్రీమతి సుచేత కృపలాని ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హర్షాన్ని వెల్లడించారు. శ్రీ సంజీవయ్య ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, సమాజంలో సముచితస్థానాన్ని సంపాదించడానికై కృషిచేసిన మహిళను కాంగ్రెసు ప్రోత్సహిస్తున్నదన్నారు.

శ్రీ బి. రామకృష్ణారావు, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ కె. చెంగల్రాయ రెడ్డి, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ యస్. జయపాల్ రెడ్డి, శ్రీ యస్. బి. చవాన్, శ్రీ యస్. కె. పాటిల్, శ్రీ యస్. నిజలింగప్ప, శ్రీ యస్. కె. డే, శ్రీ యస్. ఎన్. సిన్హా, శ్రీ యస్. ఎన్. మిశ్రా, శ్రీ యస్. ఎం. యూసఫ్, శ్రీ యస్. ఎం. జోషి, శ్రీ యస్. ఎన్. సుబ్బారావు, శ్రీ యస్. ఎన్. సుబ్బారావు, శ్రీ యస్. ఎన్. సుబ్బారావు

పంచాంగం

మంగళవారం

24-9-1963

శ్రీ శోభకృత్ సంవత్సర అధికఆశ్వయుజ శుద్ధ షష్ఠి పగలు 11-54వరకు. అనూరాధ ఉదయం 9-38 వరకు. వర్జ్యం లేదు 3-54 మొదలు 5-41 వరకు. షష్ఠి తిథి.

వ్యాపారస్తులకు:- వెండిబంగారాలు పరిశ్రమలు తేజి. నూనెదినుసులు తేజి పాగాలు, నల్లధాన్యములు తేజి

రైతులకు:- మామూలు పనులు చూచుకొనుటకు మంచిది

మంచిచెడులు — దైవసంబంధిత వ్యక్తి వ్యాపారాలకు, సంఘ, రాజకార్యాలకు మంచిది. పయాణాలకు, డబ్బు లావాదేవీలకు, ప్రాణకోశలకు మంచిదికాదు. కుటుంబకలహాలు రావచ్చు.

అదృష్ట సంఖ్యలు:- 5-6-4

ఆంధ్రభూమి

మంగళవారం, సెప్టెం. 24-'63

ప్రసరిస్తున్న నీడలు

గుజరాత్‌లో మంత్రివర్గం మార్పు మొరార్జీదేశాయ్‌కి అఖండ విజయం అనుకుంటే, ఉత్తర ప్రదేశ్‌లో శ్రీమతి సుచేతా కృపలానీ ఎన్నిక ఎవరికి విజయం? ఎవరూ బహిరంగంగా ఊహాగానాలు చెయ్యడం లేదు గాని లోలోపల అందరికీ తెలుసు. ఉత్తర ప్రదేశ్ అంటే ప్రధాని నెహ్రూ స్వరాష్ట్రం; లాల్ బహదూర్ శాస్త్రి స్వరాష్ట్రం. శ్రీమతి సుచేత ఎన్నిక ఆ యిద్దరు అగ్రనాయకుల అభిమతానుసారం జరిగిందని ఎవరూ అనలేరు. శ్రీ చంద్రభాను గుప్తా తన వలుకుబడిని మరొక్కసారి రుజువుచేశారు. కామరాజ్ పథకం ప్రకారం గుప్తా అయితే వైదొలగారు గాని ఆయన పలుకుబడి యథాతథంగానే ఉంది. అజిత్ ప్రసాద్ జైన్ ఎంత ప్రయత్నించినా తనది పైచెయ్యి అనిపించుకోలేకపోతున్నాడు.

శ్రీమతి సుచేతా కృపలానీ విజయానికి దేశంలోని సహృదయులందరూ సంతోషిస్తారు. స్వతంత్ర భారతంలో ఒక స్త్రీ ముఖ్యమంత్రి కావడం యిది మొదటిసారి; ఆ విధంగా ఆమె చరిత్ర సృష్టించారు. ఐతే ఆమె అస్పృశ్య స్త్రీ అవడం ఒకటే కాదు. స్వాతంత్ర్య పోరాటపు రోజులలో ఆమె ఎనలేని త్యాగం చేసారు. ఆమె తరం నాయకులలో ఆమెకు ప్రముఖస్థానం ఉన్నది. గాంధీజీ దర్శనంకూడా ఎన్నడూ ఎరగని నేటి కాంగ్రెస్ నాయకమణులకు ఆచార్య కృపలానీని వ్యక్తిగతంగా దూషించి అవహేళించడం తేలికగాని, కృపలానీ దంపతుల దేశసేవ, త్యాగం, ఎటువంటివో తెలిసి విలువలు పాటించేవారు అంత తేలికగా మాటాడరు; శ్రీమతి కృపలానీని ధైర్యంగా ఎన్నుకుని సముచిత రీతిని గౌరవించిన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ్యులు అభినందనీయులు. ఇటీవల ఆచార్య కృపలానీని పార్లమెంటు లాబీలో దుర్భాషలాడి ఆ వృద్ధునికి మనస్తాపం కలిగించినవారి ప్రవర్తనకు ఒక రకంగా యిది దిద్దుబాటు. ఇంకా ఆసుపత్రిలో ఉన్న ఆచార్యజీ త్వరగా కోలుకుంటారని దేశంలోని సహృదయులందరూ ఆశిస్తున్నారు.

శ్రీమతి సుచేత ఎన్నికకు శ్రీ కామరాజ్ స్వయంగా హాజరై ఎన్నిక జరిపించారు కనుక, ఉత్తర ప్రదేశ్ రాజకీయ వాతావరణాన్ని ఆయన అర్థం చేసుకుని ఉండాలి. అక్కడి ముఠాలు, వాటి మధ్య తగాయిదాలు, తెరవెనుక నుండి అగ్రనాయకుల జోక్యం, అందులో కొందరి భంగపాటు-యివన్నీ గ్రహించిన శ్రీ కామరాజ్, తాను బనాయించిన పథకం ఏ రాష్ట్రంలో ఎలా అమలు జరుగుతున్నదో అంచనా వేసుకుని ఉండాలి. తక్కిన రాష్ట్రాలలో ముఖ్యమంత్రుల ఎన్నికలు సైతం అధిష్ఠాన వర్గానికి కొంత కనువిప్పు కలిగించి తీరుతాయి.

ఐతే-అధిష్ఠాన వర్గమంటే ఎవరనేది ప్రశ్న. అగ్రనాయకులే రెండుమూడు వర్గాలుగా విడిపోయారనేది దాచినా దాగని సత్యం. శ్రీ ఎస్.కె. పాటిల్ మొన్న చేసిన ప్రకటన, రాబోయే సంఘర్షణకు నాంది. కామరాజ్ పథకం నెపంతో నెహ్రూ తీసుకున్న చర్యను పాటిల్ సమర్థించలేదన్నది తేలిపోయింది. అలాగే, మొరార్జీగారు వాచ్యంగా బైటపడలేదు గాని, తన వైఖరిని మాత్రం చర్యలలో దాచుకోవడం లేదు. గుజరాత్ ఆయన గుప్పెటలో ఉంది; ఉత్తర ప్రదేశ్‌లో సైతం ఆయనకు పలుకుబడి ఉందని రుజువైంది. పరాభవించబడిన వ్యక్తిగనక, ఆయన అంతటితో ఆగుతారా? ప్రతిరాష్ట్రం లోనూ ఒక ముఠాను సృష్టించాలని ప్రయత్నిస్తారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేజిక్కించుకోవడానికి చూస్తున్నారని అభిజ్ఞవర్గాలనుండి వినవస్తున్నది.

పాటిల్, మొరార్జీలు కలిసికట్టుగా పనిచేస్తారా అంటే, ఆ సూచనలు కానరావడం లేదు. శ్రీ అతుల్య ఘోష్ కాంగ్రెస్ అధ్యక్షుడు కావాలని పాటిల్ బహిరంగ ప్రకటన చేశారు. ఐతే - ఉభయులూ నెహ్రూ వర్గానికి దూరమైనారనేది మాత్రం ఖాయం. మహారాష్ట్రీ గుజరాత్‌లు రెండూ కలిసి పశ్చిమ ఇండియా అవుతుంది. అవి రెండూ నెహ్రూ ప్రాబల్యం నుండి జారిపోయే సూచనలు కన్పిస్తున్నాయి. ఉత్తర ప్రదేశ్ ఆయన అదుపు తప్పింది. పంజాబ్‌లో అరాజకరంగా ఉంది. కైరాన్‌ను బుజాని కెత్తుకోవడంవల్ల నెహ్రూకు భారమే కాని బలం చేకూరదు.

పోగా - దక్షిణ రాష్ట్రాలు మిగిలాయి. వాటిలో కేరళ ఎప్పుడూ కాంగ్రెస్‌కు సమస్యగానే ఉంటున్నది. మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌లు కాస్త సమితంగా ఉన్నాయిగాని, లోలోపల చీలికలు ప్రారంభమైనాయి. పేటి వరకూ అవి నెహ్రూకు అండగా నిలుస్తున్నాయిగాని, త్వరలో రామన్న కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సమయంలో పరిస్థితులు ఎలా మారుతాయో చెప్పలేము. అగ్రనాయకులే రెండుమూడు ముఠాలుగా విడిపోయినప్పుడు, వాటి ప్రభావం రాష్ట్రాలపై పడకతప్పదు. తమ బలం కోసం కేంద్ర నాయకులు రాష్ట్రాలను కూడగటుకునే స్థితికి వస్తే, కేంద్రం బలహీన పడడం అనివార్యం.

క్రమక్రమంగా ప్రధాని నెహ్రూ తన సహచరులలో అత్యధికులను దూరం చేసుకుని, కొద్ది మందిపై ఆధారపడడం గమనించదగినది. ఆయన అంతరంగికులలో అతిముఖ్యులు శ్రీ కృష్ణమీనన్. మంత్రివర్గంలో లేకపోయినా ఆయన పలుకుబడి నెహ్రూ ఆధారపడుతున్నారు. మీనన్‌ది పునాది లేని గాలిమేడ నాయకత్వం. కాబట్టి సహచరులనుండి ప్రధానిని వేరుచేయడం మీనన్‌కు అవసరం. లేకపోతే తన పలుకుబడికి అస్తిత్వం ఉండదు.

మొత్తంమీద కామరాజ్ పథకం కాంగ్రెస్ పాలక వర్గంలో ఒక దుమారాన్ని రేపింది. ఐకమత్యం సాధిస్తుందనుకుంటే అది బెడిసికొట్టి విచ్ఛిన్నతకు దారితీస్తున్నది. అంతవరకూ గుట్టుగా, గుంభనంగా కాలక్షేపం చేస్తున్న అగ్రనాయకత్వంలో చీలికలు ప్రస్ఫుటంగా బైటకు వస్తున్నాయి. శ్రీ పాటిల్ చెప్పినది అక్షరాలా నిజం. అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ ఒక అస్థిమిత వాతావరణం ఏర్పడింది. ఎవరు నాలుగు కాలాలపాటు పదవిలో ఉంటారో తెలియక పోవడంచేతా, యీసారికే పదవులు కోల్పోయినవారి అసంతృప్తివల్లా పరిపాలనా వ్యవహారాలు, స్తంభించిపోవడం సహజం,

సరిగ్గా వేళగాని వేళలో ప్రధాని నెహ్రూ యీ కల్లోలాన్ని తెచ్చిపెట్టి, తాను చిక్కులకు లోనై కాంగ్రెస్ పార్టీనే ఎందుకు చిక్కులో పెడుతున్నారో ఆయన సహచరులకే తెలియడం లేదు. పార్టీలోని నాలుగు వర్గాలనూ కూడగట్టుకుని, తన తరువాతి అగ్రనాయకులకు యితోధికంగా బాధ్యత అప్పగించి, భవిష్యత్ నాయకత్వానికి పునాది వేయడానికి బదులు, తన బాధ్యతలను ఎక్కువ చేసుకుని, నంగలో మూలవేళ్లు లేని జూనియర్లను దగ్గిరకు చేర్చి కాలక్షేపం చేస్తున్నారు. వర్తమానంలో అది బాగానే ఉంటుందిగాని యీ విధానం వల్ల ముప్పుందు చాలా సమస్యలుత్పన్నమవుతాయి. వాటి నీడలప్పుడే రాష్ట్రాలలో ప్రసరిస్తున్నాయి.

కమ్యూనిస్టుల కార్మిక విధానం లక్ష్యం పార్టీ శ్రేయస్సే

ఏలూరులో శ్రీ వేదుల ప్రకటన

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, సెప్టెంబరు 23

ప్రస్తుతం దేశంలో కమ్యూనిస్టులు అనుసరిస్తున్న కార్మిక విధానాలు కార్మికుల శ్రేయస్సుకొరకుగాక వారి పార్టీ శ్రేయస్సుకొరకు మాత్రమే ఉద్దేశించబడినవని జాతీయ కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు ఆరోపించారు.

హామాల్స్ కమిటీ నిర్వహించిన సందర్శనలో ఇక్కడికి వచ్చిన (శ్రీ) వేలకు 600 మంది జూట్ కార్మికులు ముద్దేశిస్తూ మాట్లాడించారు. (శ్రీ) అముదాల అప్పలస్వామి అధ్యక్షతన కాంగ్రెస్ భవనంలో యీ సమావేశం జరిగింది.

అధిక వేతనములను కోరుతూ అధికోత్పత్తికి కృషిచేయక సమ్మెలు మొదలైన విచ్ఛిన్నకర చర్యలకు కమ్యూనిస్టులు కార్మికులను ప్రోత్సహిస్తున్నారని, అధికోత్పత్తిని సాధిస్తేగాని కార్మికుల వేతనములు పెరగడం అసాధ్యమని గుర్తించవల్సిందిగా కార్మికులకు శ్రీ జగన్నాథరావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రచురిస్తున్న జీవనవ్యయ సూచికలు హాస్యాస్పదంగా ఉన్నాయని చెప్పుతూ శ్రీ జగన్నాథరావు ఇలా అన్నారు "పల్లెరైతులు గత సంవత్సరంలోపలే ఉన్నట్లుటోకు ధరలు మాత్రం నూటికి పదిహేనులు పైగా పెరిగినట్లు ప్రభుత్వ శాఖలకు లెక్కలు చూపుచున్నారు. ఇది హాస్యాస్పదమైన విషయం దేశంలోని అన్నిరంగాలలోని కార్మికులు కరువుభత్యం నూటికి పదిహేనునుండి పరపై వరకు పెరగవలసి ఉన్నదిగనుక ఇందుకొరకు కార్మికులందరు కృషి చేయాలి" అని శ్రీ వేదుల సలహా నిచ్చారు.

కేంద్రప్రభుత్వంవె నియమించిన జూట్ వేజ్ బోర్డు సిఫార్సులను తక్షణంగా వెంటనే అమలుపరుపవల్సిందిగా జూట్ మిల్లు యజమానులను కోరుచు యీ సమావేశం తీర్మానించినది.

రాజకీయ పర్యావలోకనం

నికోసియా మహాసభల సింహావలోకనం

ఆఫ్రికా, ఆసియా దేశాల సంఘీభావ సంఘ కార్యవర్గపు అరవ సమావేశం ఆటవెలె జరిగింది. ముప్పై దేశాలకు చెందిన సంఘీభావ సంఘాల కార్యవర్గాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఐరోపాకు చెందిన పోషిత్తు దేశాల ఆఫ్రికా, ఆసియా సంఘీభావ సంఘాల కార్యవేత్తలు ప్రపంచ శాంతి మహాసభ. ఇతర అంతర్జాతీయ సంఘాల కార్యవేత్తలు కూడా ఈ సమావేశానికి హాజరయినారు.

చైనా ప్రతినిధి వర్గంకూడా ఈసమావేశంలో పాల్గొని ఆఫ్రికా, ఆసియా దేశాలపైన పడగొట్టే తన విధానాన్ని రుద్దటానికి తీవ్ర ప్రయత్నం చేసింది ఈ విభజనవాదుల ప్రయత్నం అఫ్రికా, ఆసియా సంఘటనను బలహీన పరచటానికి ఉద్దేశించినదే. కాని ఈ ప్రయత్నం విఫలమైంది వలసాధిపత్యానికి, సామ్రాజ్య వాదానికి, ప్రపంచయుద్ధ ప్రమాదానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఈ ఉద్యమాన్ని చీలగొట్టే ప్రయత్నాలను వివిధ దేశాల ప్రతినిధులు ఖండించారు ఆఫ్రికా ఆసియా దేశాల సంఘటన మనకాలపు సత్యం. ప్రముఖ సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తున్నది; ఈ ఉద్యమం, ప్రపంచశాంతి కార్యక్రమంతో సోషలిస్ట్ దేశాలు కొనసాగిస్తున్న శాంతి పోరాటంలో ముడిపడి ఉన్నదని ప్రతినిధులలో అత్యధిక సంఖ్యాకులు చీలగొట్టే యత్నాలను త్రోసి రాజన్నారు. ఈ ప్రతినిధులు ఆ సమావేశంలో మాట్లాడినవానిలోట్టి వలసాధిపత్యపు వ్యతిరేక పోరాటం, శాంతిపోరాటం, యుద్ధ నిరోధన ఈ మూడింటికీవున్న సాన్నిహిత్యం గురించబడుతున్నట్టు స్పష్టమైంది చైనా విభజనవాదులకు చెంపపెట్టయిన ఈ సమావేశం ఆఫ్రికా, ఆసియా దేశాల సంఘటనను పటిష్ఠంచెయ్యటానికి కొన్ని చర్యలను తీసుకొన్నది. కోర, పాతరూపాయలలో వున్న వలసాధిపత్యానికి వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కొనసాగే పోరాటంలో ఆఫ్రికా ఆసియా దేశాల పైజలను విస్తృతంగా సంఘటిత పరచాలని నిర్ణయమైంది.

మాస్కో ఒప్పందం పట్ల ఆమోదం

అణ్వాయుధ పాటవ పరీక్షల నిషేధ సంధిపై మాస్కోలో సంతకాలు జరగటం పట్ల ఈ సమావేశ హర్షాన్ని వ్యక్తం చేస్తూ ప్రతినిధివర్గం - ప్రతినిధి వర్గంతో చేతులు కలిపే కొద్ది మంది ప్రతినిధులు మాత్రం ఆ ఒప్పందాన్ని ఆమోదిస్తూ సమావేశం చేసిన నిర్ణయం పట్ల ఎమ "రిజర్వేషన్స్" వ్యక్తం చేసి డిక్లరు చేశారు. నిర్ణయాన్ని వ్యతిరేకించినట్టయితే బయట పడిపోక తప్పదని తటస్థంగా ఉన్నారు.

మాస్కో ఒప్పందంపైన జరిగిన తీర్మానం:

"వాయు మండలంలో అంతరిక్షంలో, జలాంతరాలలో పాటవ పరీక్షలను నిషేధిస్తూ 80 దేశాలకు పైగా సమ్మతించిన ఈ ఒప్పందాన్ని ఈ ఆఫ్రికా, ఆసియా దేశాల సంఘీభావ సంఘ కార్యవర్గం హర్షిస్తున్నది పాటవ పరీక్షల సమగ్ర నిషేధం, మాస్టర్ లయధాలను ఉత్పత్తి చెయ్యటం, నిలవ చెయ్యటం సైతం నిషేధితం కావటానికి ఈ ఒప్పందం దోహదకారి కాగలదని ఆశాంక్షించి బడుతున్నది"

సార్వత్రిక, సమగ్ర నిరాయుధీకరణమే శాంతిని చిరస్థాయి చెయ్యగలుగుతుందని సూచిస్తూ ఈ సమావేశం నిరాయుధీకరణం, పాటవ పరీక్షల సమగ్ర నిషేధానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించటానికి పరిశీలన జరపటానికి ఒక అంతర్జాతీయ మహాసభను జరపటం అవసరమన్న భావాన్ని వ్యక్తం చేసింది.

ఆఫ్రికా, ఆసియా దేశాల సంఘటన సోద్యమం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ప్రపంచ దేశాల పోరాటాలతో సన్నిహిత సంబంధాలను పెట్టుకొని ముందుకు సాగాలని ఈ సమావేశం పెచ్చరించింది. సామ్రాజ్యవాద దమనదియత్నాలు దక్షిణ రొడీషియా మొదలైన దేశాల ప్రజాపోరాటాలపాత్రలు పైదిగ్బంధనం పెర్కొనటం జరిగింది.

ఆఫ్రికా, ఆసియా దేశాల ప్రజల ఐక్యత సంఘీభావ ప్రాముఖ్యాన్ని వ్యక్తంచేస్తూ ఈ సమావేశం ఒక రాజకీయ తీర్మానాన్ని కూడా చేసింది. ఆ తీర్మానంలో సిసిఎస్ ప్రజలు, తమ భూభాగ మీది యుద్ధ స్థావరాలు రద్దుచెయ్యబడాలని కోరుతూ కొనసాగిస్తున్న పోరాటంపట్ల ఈ సమావేశం తన భావాన్ని వెలుబుచ్చి ఐక్యపోరాటాన్ని బలపరచింది.

ప్రపంచ సమైక్యత

ఆఫ్రికా ఆసియా దేశాల సంఘటనోద్యమం, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కొనసాగే పోరాటం ఈ రెండింటికీ సంబంధాలుండాలని ఈ సమావేశం పొడిక్కి చెప్పింది భిన్న పాంథిక వ్యవస్థలకు చెందిన స్వతంత్ర రాజ్యాల మధ్య శాంతియుత సహజీవనం; శాంతికొరకు, పార్శ్వదిక నిమగ్న నిరాయుధీకరణం కొరకు పరమాణు ఆయుధ పాటవ పరీక్షల సమగ్ర నిషేధంకొరకు ఆ ఆయుధాల ఉత్పత్తి నిషేధంకొరకు; యుద్ధ పరాలను రద్దు పరచటం కొరకు పవంచ వ్యాపంగా కొనసాగుతున్న పోరాటాన్ని ఈ సంఘటన కార్యవర్గం బలపరిచింది.

ఆఫ్రికా, ఆసియా దేశాల మహిళా మహాసభ 1964 ద్వితీయార్థంలో జరుగబడాలని ఈ సమావేశం నిర్ణయించింది

కార్యవర్గ సమావేశం విజయవంతంగా ముగిసిన తరువాత ప్రతినిధులు సంఘీభావ సూచకంగా అంతా నిలుచున్నప్పుడు చైనా ప్రతినిధులు తప్పుకున్నారు. సమావేశం చివరన కార్యవర్గాధ్యక్షుడు సిసిఎస్ ప్రజాకాయకుడు వాసోగ్ విస్సారిడెస్ ప్రతిభా విలేఖరులతో గోష్ఠి జరపారు నిరాయుధీకరణ కొరకు శాంతికోసం సంప్రదించాలని ప్రజలు కొనసాగిస్తున్న పోరాటాలను బలపరుస్తూ ఆసియా, ఆఫ్రికా దేశాల జనులు ఒక్కటిగా ముందుకు సాగుతున్నవని ఆ భావాన్ని ఆయన వ్యక్తపరిచారు

మధ్యప్రదేశ్ నాయకునిఎన్నిక ఏకగ్రీవంగా జరపడానికి ఆఖరుసారి యత్నాలు

భోపాల్, సెప్టెంబర్ 23

సూతన నాయకుని ఎన్నుకొనే విషయంలో మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోని ఉభయవర్గాల మధ్య సామరస్యాన్ని సాధించడానికి ఆఖరు యత్నాలు జరుగుతూ ఉన్నవి.

రేపు జరుగనున్న ఎన్నికను వర్జ్యవేషించడానికై శ్రీ జగ్జీవన్ రామ్ భోపాల్ వచ్చారు.

శ్రీ జగ్జీవన్ రామ్ ప్రతిభా విలేకరులతో మాట్లాడుతూ, మధ్యప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరుగగలదనే ఆశాభావాన్ని వ్యక్తంచేసారు.

ఏకగ్రీవంగాపార్టీ నాయకుని ఎన్నుకోవలసిందిగా కోరుతూ, ఆయన ఉభయ వర్గాలవారికి విజ్ఞప్తి చేసారు.

విద్యాసంస్థలకు దాతల పేర్లు

ప్రభుత్వ వివరణ

హైదరాబాదు సెప్టెంబర్ 23 (ఎ.ఎస.-ఎస్)

విద్యాసంస్థలకు భూరి విరాళాలు యిచ్చిన దాతల పేర్లు పెట్టే విషయంలో అన్ని పంచాయతి సమితులకు రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియచేసింది

సమాజాభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన రాష్ట్ర కాదన సభ్యుల సలహా సంఘ రివ కార్యక్రమ సమావేశంలో గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు విద్యాసంస్థలకు, భూరి విరాళాలు యిచ్చి తోడ్పడిన దాతల పేర్లను పెట్టే అంశాన్ని లేవనెత్తారు. ఆయన ఈ సందర్భంలో రాష్ట్ర విద్యాశాఖాధికారితో సంప్రదింపులు జరిపారు.

ఒక ప్రాథమిక పాఠశాలను నెల్లూరు జిల్లాలో దానికి అవసరమయ్యే మొత్తాన్ని విరాళంగా యిచ్చి తోడ్పడినదాత పేరుచే పేరును ఆ సంస్థకు పెట్టడానికి అనుమతించాలని విద్యాశాఖాధికారికి ఆయన సూచించారు. రూ 10 వేల మొత్తానికి తక్కువ కాకుండా లేదు లేక భవనాలు నిలబడుటంలో భూరి విరాళం యిచ్చిన దాత పేరు దానికి పెట్టాలన్నారు.

ఈ సందర్భంలో రాష్ట్ర విద్యాశాఖాధికారి చేసిన ప్రతిపాదనను అంగీకరిస్తూ కొంది నవరింపులతో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది విద్యా సంస్థల కొరకు, రూ 15 వేలకు తగ్గకుండా విరాళం యిచ్చిన దాత పేరును ఆ సంస్థకు పెడుతూ ప్రభుత్వం పేరుకూడ దానికి జోడించాలని ప్రభుత్వం తన ఉత్తర్వులలో పేర్కొన్నది.

ఖమ్మం రచయితల సంఘం కార్యవర్గం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేఖరి)

ఖమ్మం, సెప్టెంబర్ 23

ఖమ్మం జిల్లా రచయితల సంఘం యిటీవల శ్రీ హీరాలాల్ మోరియా అధ్యక్షత క్రింద సమావేశమై మానవ కార్యవర్గం ఎన్నికలు జరిపారు. అధ్యక్షులు, శ్రీ మాదిరాజు రంగారావు ఉపాధ్యక్షులు, శ్రీయుతులు కె. సూర్యనారాయణ, శేషందర్ మోహన్, ఆర్. వెంకటరామారావు, కోశాధికారి, శ్రీ హీరాలాల్ మోరియా, జనరల్ కార్యదర్శి, శ్రీ కె. మధుసూదనరావు, జాయింటు కార్యదర్శి, శ్రీ కె. అప్పారావు కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు కవిరాజ్ మూర్తి, నరసింహారావు పాహారి ఎల్ల్రాజు గోపాలరావు, షేక్ మహబూబ్ అలీ, గణేశ్ రావు, శేషారావు, శ్రీమతి వాణి రమణారావు, దంటకుర్తి భాస్కరరావు, కర్మశ్రీ. చండల రామకవి, కొమరగిరి నారాయణరావు, గొట్టుపర్తి మల్లారావు మహమ్మద్ పాషా, కుమారి. ఎం. హేమలత, కోటి పుణ్యయ్య ఎం. పి.

సలహా సంఘ సభ్యులు శ్రీయుతులు శీలం సిద్ధారెడ్డి, జలగం వెంగళరావు, పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, ఎం. ఎల్. నరసింహారావు, ఎం. హనుమంతరావు

అలియాబాద్‌లో గాంధీ జయంతికి సన్నాహాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 23

అలియాబాదులోని నీలకంఠ కళాశాలకు తమము కార్యాలయములో ఈ నెల 18 వ తేదీ సాయంత్రము జరిగిన కార్యవర్గ సమావేశానికి కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు పాల్గొనబడిన పెద్దలు హాజరైనారు. నీలకంఠ కళాశాలకు తమము అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ. వి. పుల్లారెడ్డి కళాశాలకు తమము ఆశయాలను ఇంత వరకు నిర్వహిస్తూ వచ్చిన కార్యక్రమాలను వివరిస్తూ అక్టోబరు 2న కళాశాల కీర్తనము 7వ వార్షికోత్సవముతో పాటు పూజ్య బాపూజీ జయంత్యుత్సవాలు వైభవోపేతముగా జరుపడానికి వివిధ ఉపసంఘాల ద్వారా ఇంతవరకు పాల్గొంచిన కార్యక్రమాలను సమావేశములో వివరించారు.

ఐసీ పెద్దలు ఉత్సవాలు వైభవోపేతంగా జరగడానికి తమ సహాయ సహకారాలను అందజేయగలమని హామీనిచ్చారు కళాశాల కీర్తనము కార్యక్రమాలను విజయవంతం కావడానికి శ్రీ రెడ్డి కిష్టారెడ్డిగారు 101 రూపాయలను సమర్పించారు

1963వ సంవత్సరానికి మేయరు డిప్యూటి మేయర్లుగా ఎన్నికైన శ్రీ బజారనిలాల్ గుప్తా, శ్రీ కొండల్ రెడ్డిగార్లను గాంధీజయంతి వాడే సన్మానించడానికి సమావేశం తీర్మానించింది.

శ్రీ డి. దేవదాస్ కృతజ్ఞతా పూర్వక వందనములతో సమావేశము ముగిసినది.

నీళ్లహౌజులోపడి బాలుని మరణం

సికిందరాబాద్, సెప్టెంబర్ 23

ఇక్కడ చాపల బావి ఐస్టీలో నిన్న మధ్యాహ్నం మూడుగంటలకు 2 వంత్సరాల పిల్లవాడు నీళ్ల హౌజులో పడి మరణించాడు. నీటిహౌజు ప్రక్కన ఆడుకొంటున్నప్పుడు సమీదవశాత్తు పిల్లవాడుఅందులో పడిపోయినట్టు తెలుస్తున్నది.

లాభార్జనపరులను సహించరాదు

శ్రీ మనూభాయ్ షా హెచ్చరిక

బొంబాయి, సెప్టెంబరు 23 యు ఎన్.ఐ

అధికలాభార్జన ధోరణులను అంత మొందించి, ధరలు సరిగా ఉండేవిధంగాను, రైతులకు న్యాయమైన ధరలు గిట్టుబాటయే విధంగాను వాయిదా వ్యాపారసంస్థలు తమ కార్యకలాపాలను కొనసాగించాలని అంతర్రాష్ట్రీయ వాణిజ్య శాఖమంత్రి శ్రీ మనుభాయ్ షా పేడు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ గుర్తింపగల వాయిదా వ్యాపారసంస్థ అధ్యక్షులు వామిపేట్ చేయబడిన డైరెక్టర్ల మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ షా పై విధంగా విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయోత్పత్తిలో రైతుకే అధికాధాన్యం ఉన్నప్పటికీ ఈ దేశంలో అతనికి న్యాయమైన ధరలు లభిస్తాయన్న హామీ లేకుండా పోతున్నదని శ్రీ షా అన్నారు.

మతస్వాతంత్ర్యంపై పెకింగ్ నియంతల దాడి

చైనా దుర్భాక్రమణ సరిహద్దులమీద కబళించడం, పొరుగువారి కలిగించడం మాత్రమే అనుకుంటే చైనా దండయాత్ర అంతర్యాన్ని విస్మరించడం మన్నమాట. సిద్ధాంతరీత్యా మొండి వైఖరిగల చైనా పాలకులు భారత దేశానికి అతి ప్రియమైన ఆశయాలను భగ్నంచేయడానికి తలపెట్టారు. భారత దేశ సాంప్రదాయాలలోని మూలసిద్ధాంతాలను, రాజ్యాంగంలో పొందుపరచిన సిద్ధాంతాలను చైనా సిద్ధాంతాలతో పోల్చి చెప్పడం ఈ వ్యాసం ప్రధాన లక్ష్యం — సం.

ప్రాచీనకాలం నుంచి రాతియుగం నాటినుంచి నేటి అణుయుగం వరకూ మతానికి విశేష ప్రాముఖ్యం, మతంపట్ల గౌరవాభిమానాలు చెక్కుచెదరకుండా

రివరెండ్ ఎ. యం. దలయా

వుంటూనే వున్నాయి. బ్రహ్మపదార్థం కోసం మానవుడి వదన అన్వేషణ నాటికి నేటికి నిరంతరంగా కొనసాగుతూనే వున్నాయి.

శతాబ్దులుగా మానవుడు తత్త్రిపదేనేమున్న తత్వశాస్త్ర పారం. నిజ్ఞత ఈ సృష్టిని తిర్చలేక పోయినా సృష్టికర్తను తిర్చలేక పోయినా మతం వారు ఆ సృష్టికర్తను, అణుశక్తిపాటవపరీక్షలకు అలవాలమైన ఈ ఆధునిక యుగంలో అమాయ, ద్వేషం, భయ సందేహాలు, దుర్భర పరిస్థితుల ఛాయల క్రింద జీవయాత్ర సాగించే మానవునకు సహాతన ధర్మమొక్కటి రక్ష

మన రాజ్యాంగంవ్యష్ట్యాగ్ "మతం" అన్న పదాన్ని మొదట అర్థం చేసుకోడానికి ప్రయత్నిద్దాం. డాక్టర్ అంబేద్కర్ మతాన్ని అతి సమగ్రంగా నిర్వచించడం కష్టమని చెపుతూ మతాన్ని ఈ విధంగా నిర్వచించారు

"అంతరాత్మకు కట్టుబడి వుండేది, మానవజీవితాన్ని క్రమబద్ధంచేసే నైతిక ఆధ్యాత్మిక సిద్ధాంతాలతో కూడివున్నదే మతమని మన రాజ్యాంగంద్యష్ట్యా అర్థం చేసుకోవాలి.

"మతం"మత ప్రసక్తిలేని అనేకకార్యకలాపాలు దృక్పథాలు కలిగిఉండవచ్చు. కాని మన రాజ్యాంగంద్యష్ట్యా అట్టిది మతంకాజాలదు.

భారతదేశం అనేక మతాలకు పుట్టినిల్లు; తర్వాత యింకా అనేకమతాలు వచ్చి కలిశాయి. 1961 జనాభాలెక్కల ప్రకారం భారతదేశంలోని 45 కోట్ల మందిలో 30 కోట్లమంది హిందువులు; 3 కోటి 55 లక్షల మంది ముస్లిములు; 80 లక్షలమంది క్రిస్టియన్లు, అరవై లక్షల మంది సిఖ్ములు; 10 లక్షల మంది పైమతులు. లెక్కలోకిరాని యితరులుకూడా వున్నారు.

భారతదేశంలో ఏ మూల వెతికినా సర్వమతాలవారు కన్పిస్తారు. రాజ్యాంగ రచనకు పూనుకొన్నవారికి ఈ అతిముఖ్యవిషయం మొట్టమొదటగా వారి దృష్టికివచ్చింది భారతదేశంలోని వివిధ మతాలు ఒకదాని వరసు మరొకటి స్వేచ్ఛగా, సంతృప్తికరంగా, మఖంగా పరిఢవిల్లుంటే భారతదేశాన్ని మత ప్రమేయంలేనిరాజ్యంగా ప్రకటించడమొక్కటే మార్గమని వారు దృఢనిర్ణయానికి వచ్చారు.

భారతదేశం లౌకిక ప్రజారాజ్యం

లౌకిక ప్రజారాజ్యం అంటేఏమిటి? సూటిగా చెప్పాలంటే ఏమతాన్నీ భారతదేశం వ్యతిరేకించదు. ఇంకా గట్టిగా చెప్పాలంటే భారతదేశం వ్యక్తిస్వాతంత్ర్యాన్నీ, మత స్వాతంత్ర్యాన్నీ గౌరవిస్తుంది. మతంతో పనిలేకుండా ప్రతి వ్యక్తినీ భారతదేశ పౌరుడిగా పరిగణిస్తుంది. రాజ్యాంగం రీత్యా భారతదేశం ఏమతానికి కట్టుబడి లేదు ఏమతాన్నీ అభివృద్ధి చేయడానికిగాని మత విషయంలో జోక్యంకల్పించుకోడంగాని చేయదు"- ఈ నిర్వచనంలో అనేకభావ సంబంధంగల మూడు వేర్వేరు అంశాలున్నాయి. అవి యివి ప్రభుత్వం వ్యక్తి మతం. మొదటి అంశం, వ్యక్తి కి. మతానికల సంబంధాన్నిగురించినది. రాజ్యాంగం మత స్వాతంత్ర్యాన్ని గుర్తించింది. ఒక వ్యక్తి ఏ మతాన్ని అవసరించాలో ఆలోచించక, చర్చించుకుని, స్థిరమైనకి రాగల స్వేచ్ఛ రాజ్యాంగం యిచ్చింది. అంటే కర్తవ్యం రంగంలోనికిరాదు అని అర్థం. వ్యక్తిపట్ల ప్రభుత్వ వైఖరిని గురించినది రెండవ అంశం వ్యక్తిని ప్రభుత్వం "పౌరుడ"గా ప

'విశ్వజనీనతే విద్యావిధానానికి పరమ లక్ష్యం'

అనామలై యూనివర్సిటీ స్నాతకోత్సవ సంచికలో మదరాసు మంత్రి శ్రీ భక్తవత్సలం అభిభాషణ

అన్నామలైనగర్, సెప్టెంబర్ 28

విశాల దృక్పథం యూనివర్సిటీ మనదేనన్న ఉదాత్త దృష్టిని ప్రబోధించిన తమిళ సాంప్రదాయం ఈనాడు అనేక అపార్థాలకు గురికావడం జాతీయత పిడ్గేపాలకు కారణం కావడం అత్యంత శోచనీయమని మదరాసు ఆరిక, విద్యాశాఖల మంత్రి శ్రీ యమ్. భక్తవత్సలం నేడు ఇక్కడ అన్నారు.

అన్నామలై విశ్వవిద్యాలయం 33వ స్నాతకోత్సవ సందర్భంగా మదరాసు మంత్రి పై విధంగా అన్నారు "విజయమైన తమిళ అభిమానం విస్తారికి విభేదాలకు దారితీయరాదు అయన అన్నారు తమిళ అభిమానం విభేదాలకు కారణమవుతే అది శతాబ్దాల తమిళ సాంప్రదాయానికే విరుద్ధమని శ్రీ భక్తవత్సలం అన్నారు

నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యావిధానాన్ని మార్చడం అత్యంత అవసరమని అయన అన్నారు.

మన జాతి సాంప్రదాయాలకు మన త్యేక ప్రతిభకు అనుగుణమైనవి విధానాన్ని రూపొందించాలని ఆయన అన్నారు.

కోలర్ సినిమాకు వ్యతిరేకంగా సంతకాలు

లండన్ సెప్టెంబర్ 28

"కిస్టీస్ కోలర్ కథ" పేరుతో ప్రతికరణ జరుగుతున్న ప్రచారం లండన్ వీధులలో సాగుతున్నదని చిత్ర చిత్రాత జాన్ వాట్ తెలియజేశారు

చిత్రానికి వ్యతిరేకంగా 14 వేల మంది చేసిన విజ్ఞప్తిని మంగళవారం పార్లమెంటు చర్చిస్తున్న ప్రభుత్వం యీ చిత్రాన్ని ఆపుచేస్తుందని భావిస్తున్నారు. అనుమతి పొందిన యీ చిత్రాన్ని ప్రభుత్వం ఎల్లా ఆపుచేయగలదని శ్రీ వాట్ అన్నారు ఈ చిత్రం వచ్చే వారం తెరకి పూర్తవుతుంది.

అమెరికా రాయబార కార్యాలయంలో కొత్త సలహాదారు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28

ఇక్కడి అమెరికన్ రాయబార కార్యాలయంలో నియుక్తులైన కొత్త సలహాదారు జోసెఫ్ నెథనియల్ గ్రీన్, జూనియర్ న్యూఢిల్లీలోని ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. వెనకన ఇ ఎల్. మైమన్స్ స్థానికి శ్రీ గ్రీన్ నియుక్తులైనారు శ్రీ మైమన్ వాషింగ్టన్‌లో కొత్త ఉద్యోగానికి బదలీ అయినారు.

శ్రీ గ్రీన్ లాగోస్ (నైజీరియా లోని అమెరికన్ రాయబార కార్యాలయంలో 1961 జనవరినుంచి డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా ఉంటున్నారు. ప్రభుత్వ పదవుల నుండి పైకి వచ్చిన శ్రీ గ్రీన్ ఇంతకు ముందు వాషింగ్టన్‌లో విదేశాంగ కార్యాలయంలోనూ, జర్మనీ, ఆసియా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా దేశాలలోనూ పని చేశారు. 1941లో ఈయన విదేశాంగ శాఖలో చేరారు 1920లో ఈయన న్యూయార్క్‌లో జన్మించాడు యేల్ యునివర్సిటీ పట్టభద్రుడు.

1957 నుంచి 1959 వరకు విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డలెస్ ప్రత్యేక సలహాదారుగా శ్రీ గ్రీన్ క్షయరోగ లాగోస్‌కి వెళ్లేముందు లండన్‌లోని రాయల్ డిఫెన్సు కాలేజీలో ఒక సంవత్సరం గడిపారు రెండవ ప్రపంచ యుద్ధంలో శ్రీ గ్రీన్ అమెరికన్ నౌకాదళంలో పనిచేశారు. తరువాత ఈయన ఇటలీలో మిత్రరాజ్యాల కంట్రోలు మిషన్ సభ్యులుగా ఉన్నారు యుద్ధానంతరం జర్మనీ శ్రీ గ్రీన్ ఇటలీలోని రోమ్, బెల్గ్రేడ్‌లలోని అమెరికన్ రాయబార కార్యాలయంలో పని చేశారు ఇటీవల ఈయన టూవా, మాంట్రియల్ (కెనడా)లలోనూ సింగపూర్‌లో అమెరికన్ కాన్సుల్ గానూ బాన్ (జర్మనీ)లో అమెరికన్ రాయబార కార్యాలయంలో రాజకీయ వ్యవహారాల అధికారిగానూ పని చేశారు

శ్రీ గ్రీన్‌తోపాటు కుమారి కేథీ కూడా న్యూఢిల్లీ వచ్చారు గ్రీన్ దంపతులు మరికొన్ని వారాల తరువాత ఇండియా వచ్చారు గ్రీన్ కుటుంబం తిలక్ నూర్ 10 వ నంబరు ఇంట్లో నివసిస్తుంది.

ఈ కొత్త అమెరికన్ అధికారి నిన్న న్యూఢిల్లీనుంచి బయలుదేరి పంజాబు వెళ్లారు. అక్కడ భారత అభివృద్ధి పథకాలను, అమెరికన్ శాంతిదళం సహా, అమెరికా సహాయం చేస్తున్న ఇతర కార్యక్రమాలను పరిశీలిస్తారు. వీలోపే వ్యవసాయ విస్తరణ విధాన సంస్థ భాక్రా ఆనకట్టనంగల్ ఆనకట్ట, చండీగఢ్, లూధియానాలోని పంజాబు వ్యవసాయ విశ్వవిద్యాలయం. అమృతసర్ సందర్శిస్తారు చండీఘర్‌లో శ్రీ కన్ పంజాబు రాష్ట్ర ప్రభుత్వాధికారులను కలుసుకుంటారు. నవీన పట్టణంలోని మాజీ విశాల కేంద్రాన్ని కూడా సందర్శిస్తారు

ప్రాథమిక తరగతులకు సమగ్ర పాఠ్యక్రమం

విద్యాశాఖ డైరెక్టరు లేఖ

పత్రికాలోకం, సెప్టెంబరు 28(స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరు యిచ్చిన ఉత్తరవు నం 9 3 యి 4/ తేదీ 10-8-68 తారీఖులో 7 వ తరగతుల పాఠశాల పాఠశాలల క్లిష్ట పాఠ్యక్రమ విధానాన్ని 6 వ తరగతి వరకు రాష్ట్రములోని అన్ని ప్రాథమిక విద్యాలయాలలో కూడా ఈ విద్యా సంవత్సరము నుండి అమలు పరచబడిందని ప్రాథమిక పాఠశాలలలో 6 వ తరగతి 1968-64 సంవత్సరాలలో తర్వాతి కూడా చదువుతున్నారు. కాబట్టి పైతరగతి ఉత్తీర్ణత అర్హత వుండినటయిన పక్షంగా 6 వ తరగతిలో పైస్కూళ్లలో 1964-65 విద్యా సంవత్సరము నుండి ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా కోవ్యమునకు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు యిచ్చిన 6 వ తరగతి పై తర్గతి సర్టిఫికెట్లు ఇవ్వవని తెల్పినట్లు అతి విశ్వసనీయంగా తెల్పింది

నేలకొండపల్లిలో గాయత్రీపీఠాధిపతుల వేదాంతోపన్యాసం

నేలకొండపల్లి, సెప్టెంబర్ 28

ఈ నెల 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల సాంస్కృతిక శాఖ ఆధ్వర్యాన (మచిలీపట్నం) పూజ్యపాద శ్రీ గాయత్రీ పీఠాధిపతులు వేదాంతోపన్యాసం యిచ్చారు

ఉపాధ్యాయులు విద్యార్థులు పురప్రముఖులు పాల్గొన్న ఈ సభా వేళలో ప్రసిద్ధమైన శ్రుతిప్రమాణబద్ధమూ తర్కరహితము అనుభవయోగ్యము అయిన వేదాంతపలికినట్టారు భగవదుపాసన సర్వజ్ఞత, సర్వశక్తి సర్వవ్యాపకతలకు దృష్టాంతము లెన్నిటినో ఉపనిషత్తులనుండి పేర్కొంటూ శాస్త్రీయంగా సిద్ధాంతీకరించారు

"మత వైవిధ్యములకు తావులేకుండా ఈ ప్రపంచపు పరమాత్మనుగూర్చి విశ్వజనీనమైన జిజ్ఞాస జరగాలి. ఆత్మజ్ఞానాన్ని పొందడమే ముక్తి తన సహజ విశుద్ధ రూపంలో ఆత్మ పరమాత్మతత్వలేశి పచ్చి దానంద స్వరూపము. దానిని అవగాహించి మనోవైకల్యాలను బాధలను అరికట్ట గలిగితే అది తిరిగి పౌర్వత్వాన్ని పొందగలదు" అన్నారు స్వామీజీ.

విద్యార్థుల నుద్దేశించి మాటాడుతూ స్వామీజీ "జగతి తత్వమేకల. పంచభూతములయందు మానవతలయందు, రుచులయందు వినయ నిష్ఠమైనటువంటి తత్వమును తెలుసుకొనుటకు జిజ్ఞాసను పెంపొందించుకోవాలి అన్నారు.

ఖమ్మం వైద్యశాలలో ఉపాధ్యాయుని భార్య మృతి

(ఆంధ్రభూమి విశేష)

ఖమ్మం, సెప్టెంబర్ 28

స్థానిక ఉపాధ్యాయుడు శ్రీ టి. వెంకటేశ్వరు భార్య శ్రీమతి రంగాయమ్మ యిటీవల ప్రభుత్వ వైద్యశాల మరణించినందువల ఖమ్మంజిల్లా ఉపాధ్యాయుల అసోసియేషన్ అత్యవసర సమావేశాన్ని బుధవారం మృతికి సంతాపాన్ని వెలిబుచ్చుతూ శ్రీ వెంకటేశ్వరుకు సానుభూతి తెలిపారు.

శ్రీమతి రంగాయమ్మ మృతికి బాధ్యులైన వారిపైన ప్రభుత్వం దర్యాప్తు కమిటీ వేయాలని ఆయన అన్నారు. పూర్వము స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు గ్రంథాలయ ఉద్యమం కూడా ఒక భాగంగా అధికారులు ప్రజాసేవకే పాటుపడి ఉన్నారు. గ్రంథాలయాలను పరిపాలించారు. కాని నేడు ఈ ఉద్యమాన్ని ప్రభుత్వం తేలికగా తమ బాధ్యతలు తీరిపోయినవని భావిస్తున్నారు. అటూ గ్రంథాలయ పన్ను చెల్లిస్తున్నామన్న కారణంపై ప్రజలు గ్రంథాలయాలకు ఆర్థిక సహాయం చేయడం కూడా లేదు.

ఫలితంగా కమిటీ గ్రంథాలయాలు నడవకపోవడం ఇటుగ్రంథాలయ పన్ను వసూలు కానందువల్ల లోకల్ లైబ్రరీ అథారిటీలు పరమంగా నిర్వహించబడకపోవడం జరుగుతున్నవి. కావున అధికారులు అధికారేతరులయిన ప్రజలందరు గ్రంథాలయ పన్ను వసూలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి కనీసం చట్టం అవసరం కల్పిస్తున్న మేరకైనా గ్రంథాలయోద్యమాన్ని అభివృద్ధి పరచి ప్రతి గ్రామానికొక గ్రంథాలయం నెలకొల్పి తగిన పరిశీలనను రూపొందించుకొని ఆ ప్రణాళికను విజయవంతం చేయాలన్నారు

జిల్లా పంచాయతీ అధికారి గ్రంథాలయ పన్ను నూటికి నూరుపాళ్ళు పాత బకాయితో సహా వసూలు చేయాలని అంటూ అందుకే కాను ప్రత్యేక శ్రద్ధ కొనసాగలదని హామీ నిచ్చారు సమితి అధ్యక్షుడు శ్రీ ఇ గోపాలరావు ఇంకా పలువురు సభ్యులు ఈ విషయమై జరిగిన చర్చలలో పాల్గొని ఉద్యమాభివృద్ధిపట్ల ప్రత్యేక ఆసక్తిని ప్రకటించారు.

గంగిపల్లి సర్పంచ్ శ్రీ మదర్శన్ రావు మాటాడుతూ కొందరు యువకులు శక్తివంతులు ఏ కాలంలో పన్నులు ఎగగొట్టినా వారిపై ఏ విధమైన చర్య గైకొనడం జరగడం లేదన్నారు అందుకై తాగిన మార్గమును ఆలోచించి అవసర చర్యలు గైకొనవలసి ఉంటుందని ఆయన సూచించారు.

గ్రంథాలయ సెస్సు వసూళ్లలో అశ్రద్ధ

ఉదారమాన్ని ప్రభుత్వం చేపట్టినంత మాత్రాన ప్రజల బాధ్యత తీరిపోలేదని శ్రీ వెంకటరామరావు ప్రకటన

కరీంనగరం సెప్టెంబర్ 28

ఈ నెల 12వ తేదీ నాడు జరిగిన కరీంనగరం పురపాలక సమితి సర్వసభ్య సమావేశంలో జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షుడు శ్రీ వి. వేంకటరామారావు ఉపన్యసిస్తూ ప్రతి సమితి ద్వారా వసూలయిన లక్షల ధనము అభివృద్ధి ప్రణాళికపై వ్యయము జరుగుతున్నది గాని గ్రంథాలయాలపై చాలా చిన్న మొత్తం ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదన్నారు ఇంటి పన్నుపై లేదా ఆస్తి పన్నుపై వసూలు చేసేవారమే మాత్రపు గ్రంథాలయ సెస్సుపై ఆధారపడి గ్రంథాలయ ఉద్యమం కుంటుపడకూడదని ఆయన అన్నారు

ఈ కారణంగా ఈ ఉద్యమం చాలా వరకు కుంటుపడుతున్నది ఈ ఉద్యమం ఈ మాత్రపు గ్రంథాలయ సెస్సును కూడా పురపాలక సంఘాలు కొన్ని పంచాయతీలు మినహాయిస్తే అధిక సంఖ్యలో స్థానిక సంస్థలు సరిగా వసూలు చేయడం లేదు ఇలా ఎందుకు జరుగుతున్నదని శ్రీ వెంకటరామారావు పంచాయితీల అధికారులను ప్రశ్నించారు గ్రామ సర్పంచులు పంచాయితీలు సెస్సు వసూలు చేయడం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పూర్వము స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు గ్రంథాలయ ఉద్యమం కూడా ఒక భాగంగా అధికారులు ప్రజాసేవకే పాటుపడి ఉన్నారు. గ్రంథాలయాలను పరిపాలించారు. కాని నేడు ఈ ఉద్యమాన్ని ప్రభుత్వం తేలికగా తమ బాధ్యతలు తీరిపోయినవని భావిస్తున్నారు. అటూ గ్రంథాలయ పన్ను చెల్లిస్తున్నామన్న కారణంపై ప్రజలు గ్రంథాలయాలకు ఆర్థిక సహాయం చేయడం కూడా లేదు.

కరీంనగరం పురపాలక సంఘం ఇటుగ్రంథాలయ సెస్సు వసూలు కానందువల్ల లోకల్ లైబ్రరీ అథారిటీలు పరమంగా నిర్వహించబడకపోవడం జరుగుతున్నవి. కావున అధికారులు అధికారేతరులయిన ప్రజలందరు గ్రంథాలయ పన్ను వసూలు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రంథాలయాలను పరిపాలించాలని మరొక తీర్మానం చేశారు.

యెమన్ మాజీ ఉపప్రధాని శ్రీ చైదాని అరెస్టు

బాగ్దాద్ సెప్టెంబర్ 28 (యు.పి.ఐ.)

యెమెన్ మాజీ ఉపప్రధాని శ్రీ అబ్దుల్ రహమాన్ అల్ చైదానిని కైరోలో అరెస్టు చేసినట్టు తెలుస్తోందని బాగ్దాద్ రేడియో నిన్న ప్రసారం చేసింది

ప్రస్తుత యెమెన్ అధ్యక్షుడు మార్షల్ అల్. శ్రీ చైదానిని పదవీచ్యుతుని చేసిన తరువాత ఆయన కొంతకాలం పదెన్‌లో గడుపుతూ, గత మంగళవారం కైరో చేరారు

శ్రీ చైదాని యెమెన్ జాతీయతను ఆగస్టు 29 తేదీన యెమెన్ ప్రభుత్వం తొలగించింది అతణ్ణి సామ్రాజ్యవాదుల బంటని నిందించింది

డాక్టర్ సుశీలా నయ్యర్ జకార్తా చేరిక

జకార్తా సెప్టెంబర్ 28 (వి.యస్.పి.)

ఇండియా ఆరోగ్యమంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ ఇండోనేషియాలో పదిరోజులపాటు పర్యటన కార్యక్రమంపైన నిన్న సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

శ్రీమతి నయ్యర్ ఇండోనేషియా ప్రభుత్వ ఆహ్వానంపైన ఇక్కడికి వచ్చారు.

పెకింగ్ పండితుల విపరీత ధోరణి శాంతికే భంగకరం

సోవియెట్ పాత్రికేయుల విమర్శ

మాస్కో సెప్టెంబర్ 28

ప్రపంచంలో ఆశేష ప్రజానీకం శాంతిని వాంఛిస్తూ ఉన్నప్పుడు పెకింగ్ సైద్ధాంతికులు సామ్రాజ్యవాద ఆశయాలను ప్రచారం చేస్తున్నారని సోవియెట్ జర్నలిస్టులు నిన్న ఇక్కడ విమర్శించారు.

ఇక్కడ జర్నలిస్టుల రౌండ్ టేబుల్ మహాసభ చర్చలలో పాల్గొంటూ సోవియెట్ ప్రతినిధులు పై విధంగా విమర్శించారు. సోవియట్ ప్రస్తుతం యుద్ధాన్ని నివారించి శాంతి రక్షణ కృషిలో అడుగు పెట్టనున్న తరుణంలో పెకింగ్ సైద్ధాంతికులు ఈ విధంగా ప్రచారం చేయడం ప్రపంచ శాంతికి అహితం కాగలదని సోవియెట్ పాత్రికేయులు విమర్శించారు.

శ్రీ ఎం. ఎస్. కృష్ణకు పెన్సిలజిలో డాక్టరేట్

హైదరాబాద్, సెప్టెంబర్ 28

శ్రీ ఎం. ఎస్. కృష్ణకు పెన్సిలజీ డాక్టర్ ఆఫ్ సైన్సు డిగ్రీ అర్హత కలిగినట్టు ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్ణయించింది.

మాస్కో ప్రకటనల వల్ల ఇండియా వాదానికి బలం

లండన్ సెప్టెంబర్ 28 (పి. టి. ఐ)

హిమాలయాలలో అవలంబించిన పద్ధతులనే అనుసరించి సోవియెట్ ప్రాంతాలను కూడా కాజేయాలన్న చైనా కుయుక్తులను, దుర్బుద్ధిని గత రెండు రోజులుగా మాస్కో చేస్తున్న ప్రకటనలు బటబయలు చేశాయని, మాస్కో ప్రకటనలవల్ల ఇండియా కేసు బాగా బలపడిందని ఇక్కడ పరిశీలకులు వ్యాఖ్యానించారు.

ఇన్నాళ్ళు చైనా సాగించిన ప్రచారం వల్ల కాశ్మీరు పూర్తిగా మోసపోయామని కొందరు బ్రిటిష్ కమ్యూనిస్టులు బ్రిటన్-చైనా మైత్రి సంఘ సభ్యులు ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్న సూచనలు కనపడుతున్నాయి.

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ తన ఇండియా వ్యతిరేక విధానాన్ని మార్చుకోనప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ పత్రికలకు లేఖల ద్వారా కాశ్మీర సమస్యపై పార్టీ వైఖరిని ఈ విషయంపై ప్రశ్నిస్తున్నారు

గుంటూరులో అనిబిసెంట్ వారోత్సవాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబర్ 21

శ్రీ కృష్ణా థియసాఫికల్ లాడ్జిలో అనిబిసెంటు వారోత్సవాలు ఆరంభమయినవి. 20వ తేదీనుండి 2-10-68 వరకు ఏర్పాటయిన కార్యక్రమంలో శ్రీయుతులు డాక్టర్ వి. వి. సుబ్బారావు డాక్టరు ఎస్. మల్లిఖార్జునరావు వి. సుబ్బారావు (హిందూ కాలేజి ప్రిన్సిపాల్) పి.వి. రమణరావు, ఎ. వెంకటేశ్వరరావు జి.వి. సుబ్బరామయ్య వి. గోపాలకృష్ణమూర్తి హరి ఆదిశేషు ప్రభృతులు ఆయా విషయాలపై ప్రసంగిస్తారు

జాడ తెలియని సైనికుల జీవితభీమా పాలసీలకు డబ్బు చెల్లింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28

సైనికులు యుద్ధంలో కనిపించకుండాపోయి, వారు మరణించినట్టుగా పరిగణించడం జరుగుతున్నట్లయితే, అటువంటి సైనికులకు చెందిన జీవితభీమా పాలసీలకు డబ్బు చెల్లించే విషయమై భారత ప్రభుత్వం, జీవితభీమా సంస్థతో ప్రత్యుత్తరాలు జరుపుతున్నదని రక్షణ మంత్రిత్వశాఖవారు నిన్న ప్రకటించిన పత్రికా ప్రకటనలో తెలిపారు.

యుద్ధంలో మరణించినట్టుగా పరిగణించటం జరుగుతున్న సైనిక సిబ్బంది కాలాలకు పాలసీలకు, అవి రూ 10,000 లకు మించకుండావుంటే, డబ్బు చెల్లించటానికి జీవితభీమా సంస్థ సమ్మతించింది, అటువంటి సిబ్బంది విషయంలో వారు మరణించినట్లు అధికారి రికార్డు ఏ తేదీనుంచి పరిగణించటం జరుగుతుందో ఆ తేదీనే వారు మరణించిన తేదీగా జీవితభీమా సంస్థ లెక్కలోకి తీసుకుంటుంది. ఆ పాలసీ డబ్బును పొందవలసిన వ్యక్తికి, ఆ డబ్బును చెల్లించటానికిగాను జీవిత భీమా సంస్థకు భారత ప్రభుత్వం తగిన అధికారం యిచ్చాక యుద్ధంలో కనిపించకుండా పోయిన సైనికుడు తిరిగి రావటమే జరిగితే, అటువంటి సందర్భంలో ఆ పాలసీ డబ్బును పొందిన వ్యక్తి ఆ డబ్బును తిరిగి ఇచ్చి వేయడానికి పూచీపడాలి. రు. 10,000లకు మించి వుండే పాలసీల విషయంలో పైబడే డబ్బు చెల్లించే అంశం యింకా ఆలోచనలో వుంది.

దీన్ని గురించిన నిర్ణయాన్ని జీవితభీమా సంస్థ త్వరలో ప్రకటించగలదని తెలుస్తున్నది.

లాల్ దర్వాజా ప్రాంతంలో మున్సిపల్ మండపానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్ 28 ఎ.ఎస్.ఎస్

లాల్ దర్వాజాలో మురాద్ మహల్ వద్ద ఒక మున్సిపల్ మండపానికి మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఖుదారుమాజీద్ శనివారం సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

స్థాయీసంఘం చైర్మన్ శ్రీ పి బలరామ్ అధ్యక్షత వహించారు.

6,800 రూపాయల్ ఖర్చుతో ఈ మండపం నిర్మించబడింది కార్పొరేషన్ వివిధ నిధులనుండి ఇటువంటి మండపాలు నిర్మించబడుతున్నాయి.

పాకిస్థాన్ పత్రికలు

పాకిస్థాన్ పత్రికలు ఇటీవల ఒక రేడియో ప్రసంగంలో మలయా ప్రధాన మంత్రి తుంకూ అబ్దుల్ రహ్మాన్.

బలవర్ధకాహార ప్రమాణాలను పెంచడమే హోమ్ సైన్స్ ప్రధాన లక్ష్యం:

చీఫ్ సెక్రటరీ యమ్. పి. పాయ్ ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబర్ 28

గృహశాస్త్రం బోధించే లోపు ఆరోగ్యంలో పిట్టలంలోను గల లోపం, విజ్ఞాన ఆహారాన్ని పుష్టివంతంగా చేయటమేనని, మూఢవిశ్వాసము. అవివేకము ఫలితంగా ఆహార పోషణ విధానంలో ఏర్పడినలోపాలు వివరించటమేనని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ఇక్కడ ప్రభుత్వపు గృహశాస్త్ర కళాశాలలో గ్రేట్రెవన్ వర్క్ షాపును ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు

అఖిల భారత గృహశాస్త్ర ఎసోసియేషన్, దక్షిణ ప్రాంతీయశాఖ ఈ వర్క్ షాపును నిర్వహిస్తుంది. మద్రాసు మైసూరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 60మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి. యస్. రెడ్డి ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు.

భారతీయ సాంప్రదాయానుగుణంగా జ్యోతిని వెలిగించి శ్రీ పాయ్ వర్క్ షాప్ వరకు ప్రారంభోత్సవం జరిపారు.

ఇటీవలి కాలంలో గృహశాస్త్రం సముచితమైన ప్రాధాన్యతను వహించిందని పాలకులు ప్రముఖ విద్యావేత్తలు దీని విశిష్టతను గుర్తించారని శ్రీ పాయ్ చెప్పారు

ఆయన ఉపన్యసిస్తూ యింకా యిలా అన్నారు.

విశ్వవిద్యాలయాలలో గృహశాస్త్ర కార్యక్రమాలను యింకా పటిష్టం చేసి విస్తృత పరచటానికి అవకాశాలు అనంతంగా ఉన్నాయి

మన జాతీయాభివృద్ధి కృషికి, గృహశాస్త్రం తోడ్పడినవాడు, దీని విశిష్ట ప్రయోజనం పెరిగిన పోందుతుంది

మన దేశంలోని పల్లెపట్నాలలో నివసిస్తున్న కోట్లాది ప్రజానీకానికి సంతృప్తికరము. ఆరోగ్య పరము అయిన గృహాలు సమకూర్చుటమే, అన్నిప్రాంతాలు పరిశీలన ప్రధాన లక్ష్యం. ప్రజానీకంలోని పేద వర్గాలకు చెందినవారి అభ్యున్నతి, గృహ నిర్మాణ లైన గృహిణులకు సక్రమ విద్యా వ్యాప్తి కలిగించటం పైన ఆధారపడి వుంటుంది బహిరంగ ప్రజా కార్యక్రమాలలో ఆరోగ్య కేంద్రములు ప్రసూతి గృహములు శిశు ఆరోగ్య కేంద్రములు, సముచితమైన పాఠ్యాంశాలను పాఠ్యపుస్తకాలలో, గృహాల పారిశుధ్యతను కాపాడటంలో తల్లుల విద్యావశ్యకతను గురించి తదనుగుణంగా దోహదం చేస్తున్నాయి.

వర్తమాన జాతీయ కృషిలో గృహశాస్త్రం అర్థవంతమైన అత్యవసరమైన భాగదేయం సమర్పించాలి.

విశ్వవిద్యాలయాలలో ఈ శాస్త్రాన్ని యువతులకు బోధించటం మాత్రాన్న మనం సంతృప్తి చెందకూడదు.

ఈ విజ్ఞాన ఫలితాన్ని మన పేద ప్రజానీకానికి ప్రయోజనకరంగా అందచేయటమే దీని ప్రాధాన్యత.

వందవర్షవదాశికలలో వివిధ సాంఘిక సంక్షేమ, కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమాలు గృహశాస్త్రంలోని మూల సిద్ధాంతాలలో నైపుణ్యం, వివిధ పాయిలలో శిక్షణ పొందిన సాంఘిక సేవకుల శ్రద్ధాపూర్వకమైన కృషిని లక్ష్యిస్తున్నాయి.

అసంతృప్తికరమైన పోషణ పదార్థాలను గురించి ప్రసావిస్తూ, ఆర్థిక కారణాలు కొంతవరకు యీపరిస్థితికి కారణమని అంగీకరిస్తూ, శిశువుల పోషణలో, తల్లుల అవివేకం కారణం కావటానికి శ్రీ పాయ్ వాప్పుకోలేదు.

ప్రారంభంలో, కాలేజి ప్రిన్సిపాల్, స్థానిక వర్క్ షాపు కమిటీ చైర్మన్ డాక్టర్ (కుమారి) జి.వి. సుబ్బాయమ్మ అతిథులకు స్వాగతం చెప్పారు. దక్షిణ ప్రాంతీయ శాఖ అర్గనైజర్ కుమారి డొరొథి ఎం. పియర్సన్, గృహశాస్త్ర ఎసోసియేషన్ చరిత్రను సంగ్రహంగా వివరించారు. ఈశాఖాధ్యక్షులు డాక్టరు యస్ థియోఫిలస్, వర్క్ షాపు ఉద్దేశాన్ని గురించి ఉపన్యసించారు.

కార్యదర్శి డాక్టర్ రత్నాఅరుణాదేవి వందన సమర్పణ చేశారు. ఈవేడుక త్వరలో అక్టోబర్ 16వ తేదీ నాడు వర్క్ షాపు కార్యక్రమం ముగుస్తుంది.

శాసనసభలలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం

శ్రీ కోటేశ్వరరావ్ విజ్ఞప్తి

మహాబూబ్‌నగర్, సెప్టెంబర్ 28 (ఎ. యస్ యస్.)

భారతదేశంలో ప్రజాస్వామ్యం సక్రమంగా పని చెయ్యడానికి, పార్లమెంటులోను రాష్ట్ర శాసనసభలలోను ఉపాధ్యాయ ప్రతినిధులకు ప్రత్యేక స్థానాలు ఏర్పాటుచెయ్యాలని, మహాబూబ్ కాలేజి ప్రిన్సిపాల్ (సీనియర్ ప్రొఫెసర్) శ్రీ యమ్. యస్. కోటేశ్వరరావ్ విజ్ఞప్తిచేశారు.

గత శుక్రవారం నాడు జరుగుతున్న పాఠశాలలో జరిగిన సమావేశంలో మాటాడుతూ శ్రీ కోటేశ్వరరావ్ పై విధంగా అన్నారు

మహాబూబ్‌నగర్ ప్రభుత్వ కాలేజి విద్యార్థి సంఘాన్ని ప్రారంభిస్తూ విద్యార్థి సంఘాలకు జరిగే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, భావి యందు రాష్ట్ర మైన ప్రజాస్వామ్యంలో శిక్షణ, విద్యార్థి సంఘాలలో శిక్షణ చాలా అవసరమని శ్రీ కోటేశ్వరరావ్ అన్నారు.

శ్రీ కాల చంద్రశేఖర సమావేశానికి అధ్యక్షత వహించారు

ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. శివరామ్ వందన సమర్పణ చేశారు.

82 ఎకరాలలో యీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి నిర్మించారు.

అంతర్కళాశాల ఆటల పోటీల ఫలితాలు

తిరుపతి సెప్టెంబర్ 28

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ మైదానంలో యీనెల 18వ తేదీన జరిగిన అంతర్ కళాశాల ఆటల పోటీల ఫలితాలు:-

కబడ్డీ:- తిరుపతి, యస్. వి వ్యవసాయ కళాశాలను తిరుపతి ఆంధ్రా వెటరనరీ కళాశాల 32-11 పాయింట్లతో ఓడించింది.

వాలీబాల్ - తిరుపతి యస్. వి. ప్రభుత్వ పాలిటెక్నిక్; తిరుపతి ఆంధ్రా వెటరనరీ కళాశాలను 6-15; 11-15 పాయింట్లతో వోడించింది.

పోతునూరులో స్వామి వివేకానంద శత జయంత్యుత్సవం

ఏలూరు, సెప్టెంబరు 28 (స్వ. వి)

ఇచ్చటికి దగ్గరలో ఉన్న పోతునూరు గ్రామంలో రెండురోజులక్రితం స్వామి వివేకానంద శతజయంత్యుత్సవం స్వామి సర్వేశ్వరానంద సమక్షంలో జరిగింది. ఉదయం స్వామీజీ పటాన్ని పుష్పమాలలతో అలంకరించి స్త్రీ పురుషులందరు ఊరేగించారు.

సాయంత్రం వాణీ పఠనమందిరంలో స్వామి సర్వేశ్వరానంద అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. అధ్యక్షులు శ్రీ వెలమాటి శ్రీనివాసరాయణ శ్రీ మానం వెంకట్రామయ్య శ్రీ వెలమాటి సూర్యనారాయణ వగైరాలు వివేకానందుని గురించి మాటాడారు.

శ్రీ కొమ్మారెడ్డి బాపయ్య చౌదరి తగిన ఏర్పాట్లు గావించారు.

మలేసియా సమాఖ్య:

కోటి జనాభాగల కొత్త కామన్ వెల్త్ రాజ్యం

కామన్ వెల్తులోఉండే మరో కొత్త రాజ్యం మలేసియా సెప్టెంబరు 15 అర్ధరాత్రి ఏర్పడినది. మలయాలోని 11 రాష్ట్రాలలో సింగపూర్, ఉత్తర బోర్నియో (ఇప్పటిసాబా), సారవాక్ మొత్తం 14రాష్ట్రాలుంటాయిసింగపూర్, ఉత్తరబోర్నియో, సారవాక్ లకు స్వాతంత్ర్యం లభించినది. సమాఖ్య మొత్తం జనాభా 1,00 00 000.

ఈ ఏర్పాటు పద్ధతిలోనే సింగపూర్, సారవాక్, ఉత్తర బోర్నియో లపై సార్వభౌమత్వాధికారమును సెప్టెంబర్ 16వ వదలుకొనడం ద్వారా దాదాపు 144 సంవత్సరాల క్రిందట ఆ దేశాలతో ఏర్పడిన సంబంధమును వదలుకొన్నట్లయ్యింది.

మలయా, సింగపూర్, సారవాక్, ఉత్తర బోర్నియో టూనీలు రాజకీయంగా, ఆర్థికంగా సంఘంగా ఏర్పడే అవకాశమును 1961 జూన్‌లో మలయా ప్రధానమంత్రి తుంకూ అబ్దుల్ రహమాన్ సూచించిన తరువాత బ్రిటన్ ఆయా దేశాలమధ్య రెండుసంవత్సరాలు జరిగిన సమావేశాల ఫలితం మలేసియా మాఖ్య.

మలయా ప్రభుత్వంతో మంతనాలు జరుపగా ప్రస్తుతం మలేసియా సమాఖ్యలో చేరరాదని ఇటీవల నిర్ణయించినది బ్రూనీ కాని పెద్ద రాజ్యంగా ఏర్పడే సమాఖ్యలో కలవాలని సారవాక్ ఉత్తర బోర్నియోల ప్రజలు నిర్ణయించారు. వచ్చేవారం ప్రారంభమయ్యే మలేసియా సమాఖ్య విశేషమదే

ఆయా పెరిటరీల

రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయ శాఖ

మద్రాసును డి నగరానికి త్వరలో బదిలీ అయ్యే సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ఎ ఎన్. ఎస్.)

మద్రాసులోని ఎ. జి. ఆఫీసు శాఖను హైదరాబాదుకు తరలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు ఆంధ్ర ప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ వెల్లడించారు.

ప్రస్తుతం మద్రాసు శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు ఇక్కడ వసానిగ్ కాలనీలో అద్దెకాలికి గృహ వసతి కల్పించ వలసిందని యిక్కడి కార్యాలయ సిబ్బందికి మాదించారాయన సమాచార వర్గాలలో ఇండ్ల నిర్మాణం జరిగితే ఈ సందర్భంలో ఖర్చులు చాలవరకు తగ్గగలవన్న అభిప్రాయాన్ని అకౌంటెంట్ జనరల్ వ్యక్తం చేశారు.

ఎ. జి ఆఫీసులోని రిక్రియేషన్ హాలులో నేడు పాయంత్రం జరిగిన రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ కార్యాలయ ఉద్యోగుల సహకార గృహ నిర్మాణ సంస్థ (హైదరాబాదు) శాఖవారి వార్షిక సర్వసభ్య సమావేశానికి అకౌంటెంట్ జనరల్ శ్రీ వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. సొసైటీ అధ్యక్షుడు శ్రీ ఎ. డి. పోరి ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ ఆర్. ప్రభాకరరావు నివేదిక సమర్పించారు. కోశాధికారి శ్రీ టి. కృష్ణమూర్తి సమావేశానికి సమర్పించిన 1962-63వ సంవత్సరపు ఆదాయం వ్యయాల నివేదికను సభ్యులు ఆమోదించారు. సొసైటీ ఉపాధ్యక్షులు ఎ. రాజారావు వందన సమర్పణ చేశారు.

ఆత్యయిక పరిస్థితిపై వ్యాస రచనపోటీ

కరీంనగర్, సెప్టెంబర్ 23 (స్వ వి)

స్థానిక హైస్కూలు విద్యార్థులకు "ఆత్యయిక పరిస్థితిలో యువకుల కర్తవ్యత" అనే అంశంపై తెలుగులో వ్యాసరచనపోటీ యీ నెల 16వ తేదీన కరీంనగర్ జిల్లా సమాచార కేంద్రంలో జరిగింది.

సికింద్రాబాద్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి సిబ్బంది సంఘ వార్షిక మహాసభ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 22

నిన్న జరిగిన సికింద్రాబాదు టెలిఫోన్ ఎక్స్ఛేంజి మూడవతరగతి ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశానికి సంస్థ అధ్యక్షులు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి అధ్యక్షతవహించారు.

ఉద్యోగుల సమస్యలతో పెక్కింటిని పరిష్కరించడానికి అధికారులు ఆలస్యం చేస్తున్నారని, ఇదివరకే పరిష్కారమైన కేసులవిషయంలో నిర్లక్ష్యంచిన చర్యలను తీసుకోలేదని సమావేశం పేర్కొన్నది.

సిబ్బంది సంఘ కార్యదర్శిని బదిలీ జేసినందుకు నిరసన తెలుపుతూ సమావేశ సభ్యులు చేసిన తీర్మానంలో కార్యదర్శిని తిరిగి సికింద్రాబాదుకు వెంటనే బదిలీ చేయాలని అధికారులను కోరారు. వచ్చే నెల చివర్లవ వారంలో జిల్లా కమిటీ సభ జరపడానికి సమావేశం నిశ్చయించింది.

పంజాబ్ మంత్రివర్గ శాఖల విభజనలో త్వరలోనే మార్పులు

గుర్దాస్‌పూర్, సెప్టెంబర్ 22 (పి టి ఐ)

వ్యవసాయం, పంచాయితీరాజ్ కార్యక్రమాల నిర్వహణలో పంజాబ్‌లో పాటించిన కమిటీలు తనకు సంతృప్తికరంగా లేనందువల్ల తాను ఆ రెండు శాఖలను తీసుకోవలసి నిర్ణయించుకొన్నట్టు ముఖ్యమంత్రి కైరాన్ వేడుకడ ప్రకటించారు.

రాష్ట్ర మంత్రుల పోర్టుపోలియోలలో మార్పులను త్వరలో ప్రకటించనున్నట్టు ఆయన తెలిపారు.

పంజాబ్ ప్రజలకు తాను మరి కొన్ని సంవత్సరాలవరకు సేవచేయడం కొనసాగించగలనని, "వారిని వదిలేటముంచి వెళ్ళలేనని" ఆయన అన్నారు.

కచ్‌లోకి అక్రమంగా ప్రవేశించిన 16 మంది పాకిస్తానీయుల అరెస్టు

భుజ్ సెప్టెంబర్ 22 (పి ఐ)

అనుమతి పత్రాలు లేకుండా భారత భూభాగంలోకి ప్రవేశించిన 16 మంది పాకిస్తానీయులు కచ్ నిర్జనప్రదేశంలో గత వారాంతంలో అరెస్టు చేసినట్టు నేడిక్కడికి సమాచారం అందింది.

నాయకులకు ప్రజలతోకి వెళ్ళడానికి అవకాశం కల్పించడమే లక్ష్యం

కామరాజ్ పథకంపై శ్రీ కృష్ణమేనన్ వివరణ

బొంబాయి, సెప్టెంబరు 23 (పి.టి ఐ.)

ప్రజలలోకి వెళ్ళి పాలనను నైతిక్యవంతులను చేయడానికి పాలకులకు అవకాశం కల్పించడానికి కామరాజ్ పథకాన్ని రూపొందించడం జరిగిందని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నేడిక్కడ ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ప్రజాస్వామిక పోకడలిం పేళ్ళుతమ్ము కోవిదే దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం లభించినట్టు కాదని ముప్పైళ్ళక్రిందటే శ్రీ నెహ్రూ ప్రకటించారని, ప్రజాస్వామిక పోకడలం గట్టి పుచ్చాడులపై నిలవడం కోసమే ప్రజలకు నైతిక్య సంతులను చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు.

కాశ్మీర్ గురించి ప్రస్తావిస్తూ కాశ్మీర్ ఇండియా అంతర్భాగమనీ కాశ్మీర్ వివాదమంటూ లేనే లేదనీ ఆయన అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "కూలద్రోయడానికి" ఐక్య సంఘటన

అలహాబాద్ బహిరంగ సభలో డాక్టర్ లోహియా ఉద్బోధ

అలహాబాద్, సెప్టెంబర్ 22 (పి. టి. ఐ)

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని "కూలద్రోయడానికి" ప్రజలు ఐక్యసంఘటన నిర్మించాలని సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

వలసవాద మూలస్థంభాలు కోట్ల దేశ ప్రజల జీవన పరిస్థితిని దాగుపరచడంలో ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని డాక్టర్ లోహియా అన్నారు.

ఐక్యసంఘటన ఏర్పాటుకు తాను చేసిన ప్రతిపాదనకు ప్రతిపక్షాలు అనుకూలత తెలిపితే ప్రదర్శించడం లేదని, అందుకు ప్రజలు అట్టి ఐక్యసంఘటన నిర్మాణానికి పూనుకోవాలని ఆయన ఉద్బోధించారు.

దేశంలో 27 కోట్ల మంది ప్రజలు రోజుకు మూడు ఆణాలు మాత్రం సంపాదించగలుగుతున్నారని పునరుద్ఘాటిస్తూ అభివృద్ధి చాలా మందకొడిగా జరుగుతున్నదని డాక్టర్ లోహియా అన్నారు.

చిన్మయానందమిషన్ 13వ వార్షిక మహాసభ

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (ఎ.ఎస్.ఎస్)

చిన్మయానంద మిషన్ 13 వ వార్షిక మహాసభ వచ్చేనెల 12, 13 తేదీలలో సికింద్రాబాదులోని టాగోర్ హాలులో జరుగుతుంది.

ఈ సందర్భంలో లైబ్రరీయ ఉపన్యాసాలు మొదలైన కార్యక్రమాలు జరుగుతాయని మిషన్ నందమిషన్ అధ్యక్షుడు వచ్చే ఆదివారం ఉదయం 8 గంటల నుండి భగవద్గీత 18 వ అధ్యాయంపై ప్రవచనాలు ప్రారంభమవుతాయని హైదరాబాదులోని చిన్మయ మిషన్ కిరణ్ తెలిపింది. ఆదివారం ఉదయం 8 గంటలకు దివ్య జీవన సంఘ సమావేశాలు జరుగుతాయి.

సండే టైమ్సు కార్యాలయంపై దుండగుల దాడి

ఏడు వేలు స్టెర్లింగుల అపహరణ

లండన్ సెప్టెంబర్ 23 రాయిటర్

సండే టైమ్సు పత్రికా కార్యాలయంపైన నిన్నటి రాత్రి ముసుగులు ధరించిన సాయుధ పాతకులు ఎనిమిదిమంది కాస్టిల్ యార్ గదిపైన దాడిచేసి ఇద్దరు కాస్టిల్ యార్ గార్డులను కట్టివేసి ఏడు వేల స్టెర్లింగులు అపహరించారు.

ఇనుప పెట్టెలో వున్నదంతా ఏడు వేల స్టెర్లింగులు అపహరించారు.

మతస్వాతంత్ర్యంపై పెకింగ్ నియంతల దాడి

(2వ పేజీ తరువాయి)

పడేవాడే నిజమైన దేశభక్తి కలవాడని అమరగాయకుడు శాంతకుమారాంతవ అభిప్రాయాల ద్వారా ప్రచారం చేశారు. అంధయోగి శాంత మారదాస్ అందరి మన్ననలను పొందారు. అక్కడ చక్రవర్తి ఆస్థాన విద్వాంసుడు శాన్ సేవ మారదాస్ ఇంటికివెళ్ళి ఆయన బోధనాప్రభావాన్ని వివరించారు. "భగవత్ దర్శనం కోసం తీర్థయాత్రలకు వెళ్ళారంటే వారెంతో నవ్వువస్తుంది. నీటిలోని దేవతకు దాహం వేసినట్లేతే ఎంత చింతగా వుంటుంది అన్నారు. భక్తకబీర్, భారత దేశ చరిత్రలోని మూడవ యుగం బిట్టిమహాయుగం. ప్రజామహాపాలకులు మతం పట్ల కట్టుబడి వైఖరి అనుసరించారు.

ఇరవయ్యో శతాబ్దం మధ్యలో భారతదేశం అన్ని మతాలకు సంపూర్ణ స్వేచ్ఛగల లౌకిక ప్రజాస్వామ్యం నెలకొల్పబడిందంటే గత తరాలలోని అంధకారం లేకుండా అవతరించదు. దేశంలో పేలాలు సంపత్సరాలుగా ఆచరణలోవున్న మత సహనశక్తి ఫలితమే.

మనప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగం పరిరక్షించుకుని అభివృద్ధి రాష్ట్రాలలోని అభ్యుదయ సిద్ధాంతాల దృష్ట్యా సంస్కరించడం జరిగింది.

భారత రాజ్యాంగం పరిపాలనా పక్షాలకు, వర్గాలకు సంపూర్ణమైన మత స్వేచ్ఛనుంది. సమాజాన్ని మతాన్ని అవలంబించి, అనుసరిస్తూ, స్వేచ్ఛగా మతాన్ని ప్రచారం చేసుకునే హక్కు, సర్వ ప్రజలకూ వుంది.

ప్రతి మతమూ మత సంస్థలనూ, ధర్మసంస్థలనూ ఏర్పరచుకోవచ్చును. మత సంబంధమైన వ్యవహారాలను స్వేచ్ఛగా నిర్వహించుకోవచ్చును.

మత పాతిపదికపై ప్రభుత్వం వ్యక్తికీ, వ్యక్తికీ మధ్య భేదాలనీ, వర్గానికీ, వర్గానికీ మధ్య విచక్షణ చూపదు. ఏ మతానికి చెందిన వారైనప్పటికి పౌరులందరికీ ఉద్యోగ విషయాలలో సమానావకాశాలున్నాయి.

భారతదేశానికి విశ్వమంచే మత ప్రమేయంలేని ఒక రాష్ట్రీయ దృక్పథం వుందనీ, 19 వ శతాబ్దపు ఉదారవాదాన్ని అనుసరిస్తూ వుండడమేగాక, మానవ విలువలపట్ల అపారగౌరవం వుందనీ డొనాల్డ్ యూజీస్మిత్ మత ప్రమేయంలేని దేశం ఇండియా అన్న గ్రంథంలో వ్రాశారు. ఉత్తమ సిద్ధాంతాలుగల ఏమతమైనా వ్యాప్తి చెందుతుంది. ఆ వ్యాప్తిని అరికట్టదలచుకుంటే, ఆ ఉత్తమ సిద్ధాంతాలను కాలదన్ని, ఆ మతాన్నే నిర్మూలించినట్లు అవుతుంది. వ్యక్తులకుయిచ్ఛా స్వేచ్ఛ లేకుండాచేయడం కన్న హీనమైనది మరొకటి ఉండబోదు అన్నారు భారత ప్రధాని శ్రీ నెహ్రూ.

సామాన్య ప్రజలకు పండుగలన్నా, పబ్బాలన్నా ఎంతో ఆసక్తి వుంటుంది. ప్రతిరోజూ నిష్ఠగా మత సంబంధమైన పూజలు జరుపబోయినా, పండుగలలో మాత్రం అట్టి పూజలకు వారు ఎట్టి లోటూ రానివ్వరు దీపావళి ఈద్ క్రిస్మస్ గురుపావన్ జన్మదినం, ఒక మిటీ అన్ని మతాల పండుగలనూ ఆయా మతాల వారు అత్యంతోత్సాహంతో జరుపుకుంటారు.

భారతదేశంలో పరిస్థితి యిలావుండగా, చైనాలో పరిస్థితి యిందుకు పూర్తిగా భిన్నంగా వుంది. మతాలపట్ల చైనా ప్రభుత్వం అనుసరిస్తున్న ధోరణి ఎవరికైనా కోపోద్రేకాన్ని కలిగిస్తుంది. మత కారణాలపట్ల చైనా ప్రభుత్వ దౌర్జన్యానికి, క్రోధానికి గురి అయిన జియోఫిట్సుల్ అనే ఒక యువ క్రైస్తవ మత గురువు ఉదంతం చూస్తే, చైనాలో సర్వమతాలనూ నిర్మూలించేందుకు కమ్యూనిస్టు ప్రభుత్వం అవలంబిస్తున్న హింసాకాండ స్పష్టమాత్రంగానైనా తెలుస్తుంది. కమ్యూనిస్టు ప్రభుత్వం యీయనను మూడేళ్ళ పాటు బానిసకష్టాలూ పెట్టింది. చైనా మార్క్సు కమ్యూనిజం సిద్ధాంతాలను ఆయనకు మాదిరిగా, ఆయనను, కమ్యూనిస్టుగా మార్చేందుకు చైనా అధికారులు చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో ఆయనను ఒక జైలు నుంచి మరో జైలుకి మార్చి రకరకాల హింసలకు గురిచేశారు

ఆయనను పంపిన మొదటి జైలు సాధారణ నిర్బంధ శిబిరం, అక్కడ ఆయనతో ప్రశ్నావళి యిచ్చి దానికి సమాధానాలు వ్రాయమని కోరారు. ఈ జైలు శిక్షతో ఆయనలో మార్పు వచ్చి వుంటుందని ఆశించి, ఆయన దృక్పథం ఎంతవరకూ మారిందో తెలుసుకోవాలని వారి ఉద్దేశం; కాని ఆయన వ్రాసిన సమాధానం టూకీగా యిది "ప్రభుత్వాధికారాన్ని అంతా వినియోగించి ప్రజలను దైవంనుంచి దూరంచేసి, సంకోన్ముఖులను చేసి, అట్టి కమ్యూనిజం పెనుభూతమే అంతకంటే నీచమైన సామాజ్యవాదం వేరొకటి ఉండబోదు."

ఈ సమాధానం కమ్యూనిస్టు అధికారులకు గగ్గెరుగులెత్తించింది. ఆయనను మరో జైలుకు పంపారు. అక్కడ పాయుధులైన సైనికులు ఆ జైలును చుట్టి వారికి వందలసీసీ భయపెట్టి, వారి మనస్సులను మార్చి వయత్నిస్తూ వుంటారు, పవిత్రమైన వేదాంత భావాలతో మా తప్పుడు సాంఘిక సిద్ధాంతాలతో మా చెడిపోయి మనస్సులుగల వారికి చిన్నచేసే అనుభవాలనీ ఆ జైలును సైనికులు చుట్టారు, ఆ జైలులో వారికి తగు చికిత్సలేనీ, చైనా కమ్యూనిస్టు సిద్ధాంతాలపై పొషధాలతో వారి "రోగాలు" కుదురుస్తారు.

ఈ జైలులోకూడా శ్రీ బుల్ భావాలను మార్చలేకపోయేసరికి ఆ సమయంలో మరో జైలుకు పంపారు. కొత్తగా కమ్యూనిస్టులుగా మారిన బైదీల నిలయమిది. ఇంతవరకూ కమ్యూనిస్టులుగా మారకుండా వున్నవారు యీ జైలులో కొత్తగా "మ్యూనిస్టు మతం" పుచ్చుకున్న పాత బైదీలు హింసలు మారిపోస్తారు.

ఈ జైలులోకూడా ఆశించిన ఫలితం రాకపోయినందున, శ్రీ బుల్‌ను మరో జైలుకు పంపారు. దీనికి "సంఘర్షణ వేదిక" అని పేరు. ఈ జైలులో ఖైదీలు అరసంపండాలు వేస్తారు కాత్రింపజేస్తారు. కమ్యూనిజం పాఠాలు విని గుర్తులేకుండా మారిపోస్తారు ఈ శిక్షలు కొన్నివారాల పాటు సాగుతుంది రోజుకు ఒక గంట కూడా నిద్రపోనివ్వరు.

1949లో చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి రాగానే, అన్నిమతాలమీద అణచడానికి వారు ప్రయత్నాలు చేపట్టారు. యీ విధానం సత్వర ఫలితాలనివ్వలేకపోయింది. పైపెచ్చు, ముసిం మైనారిటీ వర్గం కమ్యూనిస్టు ప్రభుత్వంపై తిరుగుబాటు చేసింది.

దానితో చైనా పాలకులు తమ తమ విధానాన్ని సవరించుకోవలసి వచ్చింది. చైనాలో మత స్వాతంత్ర్యం వుంటుందని 1954 జాతీయ రాజ్యాంగంలో చైనా పాలకులు ప్రకటించుకున్నారు. కాని ఆచరణలో వారు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు మత సంబంధమైన కార్యాలన్నీ దేశ చరిత్ర పట్ల పెచ్చు శ్రద్ధవహించాలని చీనా ప్రభుత్వం ఆదేశించడానికి బాధ్యం రేపింది.

మత సంబంధమైన పూజాపునస్కారాలు చేసేవారిని చైనా ప్రభుత్వం "అభివృద్ధి విరోధులని." "పాత్రు జ్యవాదులు" అంటులనీ" ముద్రలు వేస్తోంది చైనా కమ్యూనిస్టుపార్టీ విరోధించిన మూఢాలకు లోబడి మాత్రమే మత సంబంధమైన కార్యకలాపాలనూ సాగించుకోవాలి.

దేశవ్యాప్తాలకు ప్రాధాన్యమివ్వాలి కాబట్టి, క్రైస్తవులూ, బౌద్ధులూ మత సంబంధమైన కార్యకలాపాలలో పాల్గొనాలన్న వ్యవహారాలు, డబ్బు ఖర్చు పెట్టకవాటికి స్వస్తిచెప్పాలని చైనా ప్రభుత్వం కోరింది. పూర్వకాలపు సమాధులను పైకంబ్రద్దలుకొట్టి, అ ప్రాంతాలను స్వాధీనపరుచుకుని, అభివృద్ధి పథకాలు కార్యక్రమం క్రింద కాలిపోర్నియా ప్రారంభించారు. బౌద్ధ విహారాలనూ, క్రైస్తవ మతాలయాలనూ మాడర్నైజేషన్ పేరుతో ఫిల్మ్ ప్రదర్శనాలయాలుగా మార్చారు.

అంతేకాదు, మత గురువు అందరూ కాయకష్టం చేయాలని కూడా ప్రభుత్వం శాసిస్తోంది. ఒక్కొక్కప్పుడు వారిచేత వారంలో ఏడురోజులూ కాయకష్టం చేయిస్తోంది. రోజంతా శ్రమపడిన ఆ మతగురువులకు ఒక్క క్రైస్తవులకు ఓటికి వుండదనీ, ఆ విధంగా వారి మత విశ్వాసాలను పోగొట్టవచ్చునని చైనా ప్రభుత్వోద్దేశం అంతేగాక మత సంబంధమైన పండుగ దినాలను ప్రభుత్వం సెలవుగా ప్రకటించడం లేదు

ఇండియా పాకిస్తాన్ వారు సంగతి. ఇక కొత్తతరం వారి సంగతి వేరే చెప్పనక్కరలేదు చైనాలో పిల్లలు ప్రభుత్వపొత్తు. ఎలిదండ్రులకు వారిపై ఎట్టి పాత్రు లేదు. బాల్య దశలోనే వారికి కమ్యూనిస్టు పాఠాల బోధన పారంభమవుతుంది. పాఠశాలలలో మంచి బోధనకు కొదువలేదు. అంతేకాదు, మత సిద్ధాంతాలు చేటు పుట్టేటట్టు వారి పాఠ్యక్రమం రూపొందించారు.

దొంగ సారా కాచిన వారికి శిక్షలు

(ఆంధ్రభూమి విలేకరి)

పత్తికొండ, సెప్టెంబరు 23

పత్తికొండ జ్యుడీషియల్ రెండవతరగతి మెజిస్ట్రేటు శ్రీయం. రామచంద్రారెడ్డి సెప్టెంబరు 20వ తేదీన, కొడుమూరు గ్రామస్థులు బోయచిన్నబాలన్న, బోయ రాముడు, బోయ సోమన్న అనువారలకు ఆంధ్రప్రదేశ్ మద్య నిషేధ చట్టం సెక్షన్ 4 (1) (బి) క్రింద చెరి రెండు వేలు కఠిన శిక్షను విధిస్తూ తీర్పుచెప్పారు.

దేవరకొండ, భువనగిరి సబ్‌జైలు సూపరింటెండెంటు శ్రీ డి. వెంకటేశ్వర్లు ముదాయిలు పత్తికొండ తాలూకాలోని లింగందిన్నె గ్రామ పోలీసులు సెప్టెంబరు 18 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలప్పుడు జట్టిపెట్టి దొంగ సారాయి కాచుతున్నట్లుగా కేసులు ఆరోపించబడినవి.

బులంద్‌షార్ జిల్లాలో వరదలవల్ల 25మంది మృతి

లక్నో, సెప్టెంబర్ 22 (పి టి ఐ)

యు.పి లోని బులంద్‌షార్ జిల్లాలో వందలు, ఇండ్లుకూలిన సంఘటనలలో ఇంతవరకు 25మంది చనిపోయారని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

గుంటూరులో జనసంఘం సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు సెప్టెంబరు 21

శ్రీ మున్నలూరి సత్యనారాయణ అధ్యక్షతన భారతీయ జనసంఘ గుంటూరు జిల్లా సమావేశం పట్టణ జనసంఘ కార్యాలయంలో జరిగింది.

ఆంధ్రప్రదేశ్ జనసంఘ అధ్యక్షులు శ్రీ జూపూడి రంగప్రసాదరాయణ, శ్రీ కర్లపూడి రాఘవరావు, శ్రీ బి సుబ్బరంగి పేట స్థానిక సమస్యలపై ప్రసంగించారు

1963-64 సంవత్సరానికి కార్యనిర్వాహక వర్గాలు అధ్యక్షులుగా క్రిందివారు ఎన్నికయినారు అధ్యక్షులు శ్రీ బాపనపల్లి ఆదినారాయణ కార్యదర్శి శ్రీ కాళంగి మహేశ్వరరావు సహాయ కార్యదర్శి శ్రీ తలం వెంకటసుబ్బారావు, కోశాధికారి శ్రీ మున్నలూరి బాబ్జీ.

శ్రీయుతులు కర్లపూడి రాఘవరావు టి విశ్వనాథం, చిత్తి లక్ష్మీనారాయణ, మున్నలూరి సత్యనారాయణ, పోలిశెట్టి సాంబశివరావు బొందిలి సుబ్బసింగ్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

నగరంలోని వివిధ మండలాలకు మాతన కార్యవర్గ ఎన్నికలు ఇటీవల జరిగినాయి ఈ నెలలో తేదీన శ్రీ తల్లం బాపారావు అధ్యక్షతన జరిగినకార్యవర్గ సమావేశంలో ఈ క్రింది వారు ఎన్నికైనారు:-

శ్రీ రేకపల్లి సత్యనారాయణ అధ్యక్షులు శ్రీ కటక పాండురంగారావు కార్యదర్శి శ్రీ పత్రి లక్ష్మీనారాయణ కోశాధికారి

విజయవాడ మండల కాంగ్రెస్ సభ్యుల సమావేశం:

పోటీసంఘాల ఏర్పాటు ఆరోపణలు ఖండిస్తూ శ్రీ జి.ఎస్.రాజు స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 23

నిన్న ఉదయం ఇక్కడ ఆరవ మండల కాంగ్రెస్ కార్యాలయంలో పట్టణంలోని మండల కాంగ్రెస్ కమిటీల సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తల సభ జరిగింది, శ్రీ నందిరాజు శేషారామయ్య అధ్యక్షత వహించిన ఈ సభకు మారు పాలు వందలమంది కాంగ్రెస్ కార్యకర్తలు, మండల కాంగ్రెస్ కమిటీల సభ్యులు హాజరైనారు ఈ సమావేశాన్ని 4, 6, 8, 10 మండల కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు, 3, 7, 9మండల కాంగ్రెస్ కమిటీల కార్యదర్శులు ఏర్పాటు చేశారు.

తొలుత శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి.ఎస్ రాజు ప్రసంగిస్తూ, త్వరలో జరుగనున్న పి.సి.సి. ఎన్నికల సందర్భంలో కాంగ్రెసును పటిష్టం చేయడానికి తమ తరపున పని చేయడానికి వివిధ మండలాల నుండి, వారులలోను ప్రతి ఇరువురు చొప్పున ఇద్దరు చొప్పున ఎన్నికచేయమని కోరినట్లు తెలిపారు. శ్రీయుతులు ఉప్పు రాజగోపాలరావు, పోలిశెట్టి హనుమయ్య, వీ. హాయ ప్రసన్నస్వామి పి. సత్యనారాయణరాజు వడ్డూడి భాగేశ్వరరావు పంచదార్ల సీతారామయ్య, పై. వి. రాఘవరావు గుడివాడ పేరాజు, ఎమ్. వీ. లతీఫ్ అజాద్, కరిముల్లా సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగిస్తూ, శ్రీ రాజుగారి పై ఖరీదు తమ మండల కాంగ్రెస్ కమిటీలు బలపరుస్తున్నవని పట్టణంలో పోటీ మండల కాంగ్రెస్ కమిటీలు తీసుకోవలసిన స్పష్టంచేస్తు, కాంగ్రెస్ పునరుజ్జీవనకు శ్రీ రాజు చేస్తున్న కృషిని అభినందించారు. కాంగ్రెసుకు సేవ చేసే అధికారం ఏ ఒక్కరిదీ కాదని శ్రీ మల్లెల శ్రీ రామమూర్తి అన్నారు.

ఏమ్మట శ్రీ రాజు చేస్తున్న కృషిని అపార్థం చేసుకుని, ఆయన పోటీ మండల కాంగ్రెసు కమిటీలను స్థాపిస్తున్నారని కొందరు ప్రచారం చేస్తున్నందుకు విచారం వెలిబుచ్చుతూ, శ్రీ రాజు తీసుకున్న చర్య కేవలం పి. సి. సి. ఎన్నికల నిమిత్తమే జరిగిందని, పోటీ మండల కాంగ్రెస్ సంఘాలు ఏర్పడ్డవని స్పష్టం చేస్తు పక్షగ్రీవంగా తీర్మానించబడింది.

శ్రీ రాజుకు అండదండలుగా పట్టణంలోని ఏడు మండల కాంగ్రెస్ కమిటీలలోను ఏడు మండల కాంగ్రెస్ కమిటీలు (3,4,6,7,8,9,10 కమిటీలు) సమర్థించినందుకు వారిని అభినందిస్తూ పక్షగ్రీవంగా తీర్మానించబడింది.

విజయవాడలో కాంగ్రెస్‌ను పటిష్టంచేసే మార్గాలను ఆలోచించి, ఇందు నిమిత్తం స్థానిక కాంగ్రెస్ శాసన సభ్యులతోను, ఇతర కాంగ్రెస్ నాయకులతోను, కార్యకర్తలను సంప్రతించి ఒక కార్యక్రమాన్ని రూపొందించడానికి శ్రీ రాజుకు అధికారము తీర్మానించబడింది శ్రీ మల్లెల శ్రీరామమూర్తి అభినందనలతో సభ ముగిసినది.

డాక్టర్ బి. టిఫన్

హైదరాబాదు, సెప్టెంబర్ 22

అమెరికా కాలిఫోర్నియాకు చెందిన లాస్ ఏంజెల్స్‌లోని అప్లైడ్ ఆర్ట్స్ పైన్స్ ప్రభుత్వ కళాశాలకు చెందిన అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి టిఫన్ ఈ నెల 18 న నగరానికి వచ్చిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనమిక్స్‌లో విజిటింగ్ ప్రొఫెసర్ పదవిని స్వీకరించారు ఆమె ఒక ఏడాది పాటు భారత దేశంలో గడుపుతారు.

అమెరికాలో విద్యాభ్యాసం

అభ్యర్థుల ఇంటర్వ్యూల సమాచారం

మద్రాసు, సెప్టెంబర్ 22

అమెరికాలో పై చదువులకోసం దరఖాస్తులుపెట్టుకొన్న 150 మంది దక్షిణ భారత యూనివర్సిటీల పట్టభద్రులు ప్రాథమికపరీక్షలవడ్డ తయింది మద్రాసులోని అమెరికా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యాన వారు పరీక్షలవ జరిగింది.

భారతదేశంనుంచి ఈ కార్యక్రమంక్రింద 40 మంది అభ్యర్థులను ఎంచుకోవలసి ఉన్నది వీరు 1964 65 విద్యాసంవత్సరంలో అమెరికన్ యూనివర్సిటీలలో సారస్వతశాస్త్ర, సాంఘికశాస్త్రం, సిద్ధాంత విజ్ఞానశాస్త్రాలు (ప్యూర్ సైన్సెస్) చదువుకొంటారు వీటిలో భాషలు, సాహిత్యం ఆర్థికశాస్త్రం, వాణిజ్యశాస్త్రం (బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్) పారిశ్రామిక సంబంధాలు, సాంఘిక శాస్త్రం, జంతుశాస్త్రం, రసాయనశాస్త్రం, వాతావరణశాస్త్రం వగైరా అంశాలు ఉన్నవి

ఎన్నికైన అభ్యర్థులకు ప్రయాణ ఖర్చులకుగాను ఫుల్ బ్రైట్ గ్రాంటు అమెరికన్ యూనివర్సిటీలలో చదవటానికి అయ్యే ఖర్చులకుగాను స్కిలర్ మట్ స్కాలర్ షిప్పులు ఇవ్వబడునవి ఇవి రెండూ అమెరికా ప్రభుత్వ నిధులనుంచి ఇవ్వబడినవి

ఫుల్ బ్రైట్ స్కాలర్ షిప్పులు అమెరికా, భారతదేశాలలోని ఉన్నత విద్యాధ్యయనానికి అవకాశమిచ్చే వినిమయ కార్యక్రమానికి తోడ్పడుతవి ఇండియాలో పాటు మరి 50 దేశాలకు ఫుల్ బ్రైట్ లభిస్తున్నవి 1948 నుంచి ఈ గ్రాంటు గ్రాంట్లులతో సుమారు 12,000 మంది అమెరికన్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఉన్నతవిద్య నభ్యసించారు.

ఖమ్మంలో పుస్తకాల షాపులపై పోలీసులదాడి

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, సెప్టెంబర్ 23

స్థానిక పోలీసులు నిన్నటిదినం ఖమ్మంలోని పుస్తకాలషాపులపైన దాడి జరిపి నిషేధపడిన అశ్లీల సాహిత్యాన్ని స్వాధీనపరచుకున్నారని అట్టి పుస్తకాలు యజమానులపైన ఛార్జులు నేశారని తెలుస్తోంది సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీయుతులు రామస్వామి వెంకటేశ్వరరావు ఎత్తుకులు దాడిచేశారు.

టి. టి. కె. ప్రకటనపట్ల నగర వర్గాల హర్షం

హైదరాబాదు, సెప్టెంబర్ 23 (ఎ ఎన్. ఎస్)

బంగారం కంట్రోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అవలంబించిన విధానాన్ని ప్రస్తావిస్తూ బంగారు నెండి పనివారల సంఘం అధ్యక్షులు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థాపకులు పురోహితవాసకమిటీ సభ్యుడు శ్రీ వై.ఎస్. రావు ఒక ప్రకటన చేశారు.

ఈ సందర్భంలో కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కె నిన్న లోక్‌సభలో చేసిన ప్రకటనవల్ల భిన్నాభిప్రాయమేదీ కలగడానికి అవకాశమేదీ లేదన్న శ్రీ వై. ఎస్. రావు తమ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదేవిధంగా రాష్ట్ర క్రేడ్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి రిపబ్లికన్ పార్టీ కార్యదర్శిని శ్రీమతి జి ఈశ్వరీబాయ్ పదివిధాలా ప్రకటనలు చేశారు.

హైవేస్ సిబ్బందిసమ్మెను సమర్థిస్తూ మద్దుం ప్రభృతుల ప్రకటన

హైదరాబాదు సెప్టెంబర్ 22 (ఎ. ఎన్. ఎస్)

హైదరాబాదు డివిజన్ హైవేస్ శాఖ సిబ్బంది సంఘం సమ్మె ప్రారంభించి నేటికి 18 రోజులు అయినది.

రాష్ట్రశాసన మండలి ప్రతిపక్ష నాయకుడు హైదరాబాదు నగర క్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ మద్దుం మొహిద్దీన్ సమ్మెను వ్యాఖ్యానిస్తూ చేసిన ప్రకటనలో హైదరాబాదు డివిజన్ హైవేస్ శాఖ సిబ్బంది శాఖలో కొందరు ఉద్యోగులు జారీ అయిన బదిలీ పోటీలను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ యీ నెల 10 వ తేదీ నుండి సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం అవలంబించిన పైఖరి సిబ్బంది కోర్కెలను వెంటనే తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారాయన ఆంధ్రప్రదేశ్ ఎ. ఎల్. టి. డి

'కామరాజ్ పథకం సూత్రాలను అక్షరాలా అమలు చేయాలి'

అగ్రనాయకులకు బెంగుళూర్ కాంగ్రెస్ కార్యకర్తల విజ్ఞప్తి

బెంగుళూరు, సెప్టెంబర్ 28 (పి.టి.ఐ.) కామరాజ్ పథకాన్ని వెంటనే అక్షరాలా అమలుపరచమని, పార్టీ కార్యకర్తలైన పక్షాలలోనున్న కాంగ్రెస్ అగ్రనాయకులను, కాంగ్రెస్ వర్కర్లు నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో కోరారు.

కాంగ్రెస్ సంస్థను బాగుపరచటం పైన, సమైక్యతా వాదులపై చర్చలు జరపడానికి ఈ సమావేశం జరిగిందని, సమావేశ నిర్వాహకులన్నారు. మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మైసూరు శాసనమండలి సభ్యులు శ్రీ యస్. చన్నయ్య అధ్యక్షత వహించారు. మైసూరు శాసన సభ్యులు శ్రీ కెంగారెడ్డి హూలి, సమావేశాన్ని ప్రారంభించారు. కొందరు మాజీ మంత్రులు కూడా యీ సమావేశానికి హాజరైనారు.

కాంగ్రెస్ సంస్థలో ఐకమత్యాన్ని పాదించడానికి అతిముఖ్యమైన కామరాజ్ పథకం యొక్క పూర్తి అవశ్యకతను కాంగ్రెస్ పెద్దలు గుర్తించనందుకు సమావేశం వారు తమ విచారాన్ని వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేశారు.

కాంగ్రెస్ సంస్థను పట్టి సంగానూ, చైతన్యవంతంగానూ వుంచటానికి అవసరమైన అమలు విధానాన్ని ప్రస్తుత కాంగ్రెస్ సంస్థలో వున్న పరిస్థితి బాగుపరచటానికి అడ్డుకట్టే పడేలా మార్గమని అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి విజ్ఞప్తి చేస్తూ వెరొక తీర్మానం చేశారు. ఈ మధ్య రాష్ట్రంలో జరిగిన పార్టీ ఎన్నికలలో అవ్యాయం, అక్రమం, మోసం జరిగాయని, పార్టీలోను, ప్రభుత్వంలోను పదవులలో వుండవానికి, పదవులో వున్న వర్గంవారు ఎన్నికలలో ప్రజాస్వామ్యానికి రాజ్యాంగానికి విరుద్ధమైన మార్గాలనవ లంబించారని ఆ తీర్మానం ఆరోపించింది. అఖిల భారత కాంగ్రెస్‌కు ఎన్ని అర్జీలు పెట్టినా, వారినుండి ఎట్టి విధమైన సహాయం రానందుకు వారు తమ విచారాన్ని కూడా వెలిబుచ్చారు.

శరావతి లోయ పథకాన్ని అమలు పరచటంపైన, సుప్రీయం కోరువ్యాయ మూర్తి చేత న్యాయ విచారణ జరిపించాలని ఆ సమావేశం కోరింది.

బెంగుళూరుకు ఒక బృహత్పథకాన్ని తయారు చేయవలసిన అవశ్యకతను గూర్చి కృష్ణా, గోదావరి, కావేరి నీళ్ళను మైసూరు రాష్ట్రం పూర్తిగా ఉపయోగించుకోవలసిన అవసరాన్ని గూర్చి తెలియజేస్తూ వేరొక తీర్మానాన్ని చేశారు.

బంగారం కంట్రోల్ నిబంధనల సడలింపు

సువర్ణ కార్మిక సంఘం హర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 23

స్వర్ణకారులకు బాంకాలి కంగా ఉపాధి కల్పించేనిమిత్తం "బంగారం కంట్రోలు" నిబంధనలు సవరణచేస్తూ, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి లోక్‌సభలో చేసిన ప్రకటనపట్ల సువర్ణ కార్మిక సంఘం తరపున సంఘం కార్యదర్శి శ్రీ వి. వెంకటాచారి తమ అభినందనలు తెలుపుతున్నారు.

పాఠశాలలలో గ్రంథాలయాలు

హైదరాబాదు, సెప్టెంబరు (ఎ.ఎస్.ఎస్) పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను తెప్పించుకొని ఉండకపోతే రాష్ట్ర గ్రంథాలయాల 1960 సవరణ సంవత్సరపు చట్టం నిబంధన క్రింద ఆయా గ్రంథాలయాల నుండి వాటిని పొందవచ్చు నని రాష్ట్ర ప్రభుత్వ సెకండరీ పాఠశాలలకు యిటీడీ విద్యా సంస్థలకు సూచించింది. లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షుడు ప్రతి జిల్లా ముఖ్యపట్టణంలోను ఒక కేంద్ర గ్రంథాలయం ప్రతి తాలూకా కేంద్రంలోను ఇదే మాదిరి గ్రంథాలయాలు పని చేస్తున్నాయి ఈ సూచన దృష్ట్యా విద్యా సంస్థల అధికారులు ఈ గ్రంథాలయాల నిర్వహణాధికారుల నుండి కావలసిన పుస్తకాలను తిరిగి యిచ్చే పద్ధతిపై తీసుకోడానికి వీలు కలిగింది.

హైవేస్ సిబ్బంది యూనియన్

హైదరాబాద్, సెప్టెంబర్ 28

ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గ అత్యవసర సమావేశం 1968 అక్టోబరు 1వ తేదీ (మంగళవారం) ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లో ప్రదేశ్ యూనియన్ ఆఫీసులో హిమాయతీనగర్ లో పెట్రోలువంపునకు ఎదురుగావున్న సందులో) జరుగును.

యోజనాలు: హైవేస్ వర్కర్ల జీతాల పునర్నిర్ణయము- పరిశీలన, రిటైర్మెంటు గురించి ప్రదేశ్ యూనియన్ మహాసభ్యుల, కాలనిర్ణయము, ఇతర విషయాలు.

ఆయుష్యంపై సంగీత ప్రభావం

లండన్, సెప్టెంబర్ 23

మానవుని ఆయుఆరోగ్యాలపైన సంగీతప్రభావం విశేషంగా ఉన్నదని ఒక డాక్టర్ అంటున్నారు. సంగీత సాధన వల్ల ఆరోగ్యం దృఢంగా ఉండడమే కాక, ఆయుష్యంకూడా అధికం అగలదని ఆయన సిద్ధాంతం ఈయన "మెడికల్ న్యూస్" అనే పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ, పియరిమాంటు ఆటోక్లెమ్‌పెర్డ్, వెర్డి, మొదలైన ప్రఖ్యాత వాగ్గేయకారులు సంగీతంవల్ల వృద్ధాప్యంలో కూడా దృఢంగా ఉన్నారని వివరించారు.

మద్యనిషేధ కార్యకర్తల సదస్సుకు ముఖ్యమంత్రి ప్రభృతుల విరాళాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 23

అఖిలభారత మద్య నిషేధ కార్యకర్తల ద్వితీయ సమ్మేళనం నిర్వాటుకోసం దిగిన చాందా విరాళా చిట్టుగా ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి జి. మాణిక్యరావు తెలుపుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రు. 116-00 రెవెన్యూ మంత్రి శ్రీ కాసు రామచంద్రారెడ్డి రు. 116-00 ప్రణాళిక మంత్రి శ్రీ టి. వెంకట్రామిరెడ్డి రు. 116-00 ఆర్థిక, మద్య నిషేధ శాఖల మంత్రి శ్రీ యం.ఆర్. అప్పారావు 560 రూపాయలు ఇవ్వగలనని వాగ్దానం చేశారు.

శ్రీ మొరార్జీ దేశాయి అధ్యక్షత వహించనున్న ఈ సమ్మేళనం హైదరాబాద్ లోడిసెంబరు 21 22 తేదీలలో జరుగుతుంది రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరుపుతారు.

వివిధ రాష్ట్రాలనుండి 2 వేల మంది ప్రతినిధులు హాజరౌతారు అవకాశముంది.

రాష్ట్ర సర్వోదయ అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ జీ ఆహ్వానసంఘానికి అధ్యక్షులు

ఆంధ్రప్రదేశ్ ఖాదీ బోర్డు కార్యదర్శి పండిత పరేష్ ప్రధాన్ కోశాధికారిగా మన ఉన్నారు.

విరాళాలు పంపవలసినవారు ఆహ్వాన సంఘం కార్యాలయం గాంధీభవన్ హైదరాబాద్ కు పంపాలని అధ్యక్షులు శ్రీ ప్రభాకర్ జీ విజ్ఞప్తి చేశారు.

ఆహ్వాన సంఘ వ్యవస్థాపక కార్యదర్శులుగా ఉన్న శ్రీయుతులు కె.లక్ష్మీనారాయణ, యం.సూర్యారావు, జి. వి. సుబ్బారావు,సరస్వతీహోలాచార్యులు వి.మల్లభాగుపన గుప్త కూడా విరాళాల పేకరణకై జిల్లాలలో పర్యటించ గలరని సంఘాధ్యక్షులు తెలియజేశారు.

జెమ్ పాలనకు ఆమోదముద్రణాలు

దక్షిణ సోవియట్ వామ్‌లో నగోదిన్ డిమ్ ప్రభుత్వం యీబాడు యిదివరకెన్నడూ లేనంత తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటూంది. గడచిన తొమ్మిది సంవత్సరాలలో డీమ్ ప్రభుత్వం తన యజమానుల ఆజ్ఞలను శిరసావహించే వారికి సేవ చేస్తూ వచ్చింది. వాషింగ్‌టన్ అజ్ఞానుసారం దక్షిణ వియత్ నామిస్ నియంత తన ప్రజలపై దారుణ యుద్ధాన్ని సాగించి దేశాన్ని ఒక పెద్ద బందిఖానాగా మార్చివేశాడు. ప్రజల ప్రతిఘటనను నిచ్చిన్నం చేయడానికి దమన నీతి కొనసాగించాడు. మూడేళ్ళ క్రితం ప్రభుత్వ సైన్యంలో కొందరు అధికారులు సైనికులూ అసంతృప్తితో నగోదిన్ డీమ్ భవనాన్ని ముట్టడించారు గడచిన ఎడాది డీమ్‌ఇంటిమీదబాంబులు కూడా పడాయి. అయినప్పటికి అమెరికన్ మిత్రుల ఆయుధాలూ, డాలర్ల మద్దతుతో డీమ్ సింహాసనం కూలిపోకుండా నిలబడింది.

తనకు రక్షణ వున్నదనే ధైర్యంతో నగోదిన్ డీమ్ మరింతగా ప్రజలను పీడించడం మొదలు పెట్టాడు బౌద్ధులకు విద్యార్థులమీద దౌర్జన్యాలు పాగిచాడు. దక్షిణ వియత్ నామ్ నగరాలలో మళ్ళీ రక్తపాతం కొనసాగింది.

తక్షణ చర్యలు తీసుకోక పోయినట్లయితే దక్షిణ వియత్ నామ్‌లో అమెరికా ప్రతిష్ఠ డీమ్‌తో పాటు మంటగలిసి పోతుందని అమెరికన్ ప్రభుత్వాధికారులు వాదించడం మొదలు పెట్టారు.

కొన్ని అమెరికన్ రాయబారి బిట్‌లాడ్ వ్యవహారం సర్దుబాటు చెయ్యడానికి హడావుడిగా వాషింగ్‌టన్‌కు వెళ్ళాడు నగోదిన్ డీమ్ అవినీతి చర్యలకు అమెరికన్ అధికారులూ పక్షపాతం చిరాకును వెళ్లడించాయి వాదులపై అవినీతిగా దౌర్జన్యాలు సాగించినందుకు డీమ్ ప్రభుత్వాన్ని చీవాట్లు పెట్టాలని అధ్యక్షుడు కెన్నడీ. గడచిన రెండు మాసాలలో డీమ్ ప్రభుత్వానికి ప్రజలతో సంబంధం తెగిపోయిందని ఒప్పుకున్నారు. అయినప్పటికి శాంతి నగోదిన్ డీమ్‌కు సహాయం చేస్తామన్నారు. దక్షిణవియత్ నామ్ విధానంలోనూ, బయటా ఉద్యోగులలో కొన్నిమార్పులు రావలసిఉంటుందని ఆయన అన్నారు. ఈ ప్రకటన తన కవమానకరమైందని డీమ్ ఆగ్రహాన్ని వెల్లడించాడు. అమెరికాపై డీమ్‌కు కోపం రావడానికి, అమెరికా పట్ల ఆయన నిర్లక్ష్యానికి కారణం మనం గ్రహించవచ్చును. అతనిపోకడ కొత్త పోకడను దొరికాడు. దక్షిణ వియత్ నామ్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో తోడ్పడతానని ఫ్రెంచి ప్రభుత్వం ముందుకు వచ్చింది. బయటనుండి పద్ధతి ప్రభావాన్ని తొలగించి దేశాన్ని పటిష్టం చెయ్యడంలో వియత్ నామ్ ప్రజలకు సహాయం చెయ్యడానికి తాను సిద్ధంగా వున్నానని యిటీవల డిగాల్ ఒక ప్రకటన చేశాడు. నగోదిన్ డీమ్ మునిగిపోతున్నవాడు గడ్డిపోచను పట్టుకున్నట్టుగా యీ సూచనను ఆధారంగా చేసుకుంటున్నాడు. దక్షిణ వియత్ నామ్‌లో అమెరికన్ వలుకుబడిని తొలగించడమే ఫ్రాన్స్ చేసిన సూచన ఉద్దేశమని "న్యూయార్క్ టైమ్స్" స్పష్టంగా వ్రాసింది.

ఏది ఏమైనా ఒక విషయం మాత్రం స్పష్టం. వియత్నామ్ ప్రజలు అసాధ్యమైన అధికుల సహాయం లేకుండానే తమ దేశ భవిష్యత్తును తామే నిర్ణయించుకుంటారు.

అనంతపురం రైలుస్టేషన్‌లో రాళ్ళదాడి ఓవర్ బ్రిడ్జి

అనంతపురం, సెప్టెంబర్ 23

ప్రయాణీకుల భద్రతకొరకు. అనంతపురం రైలు స్టేషన్‌లో 40 వేల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న "కాలినడక ఓవర్ బ్రిడ్జి" నిర్మాణం పూర్తి కావచ్చింది అనంతపురం గేటు లెవెల్ క్రాసింగ్ కమిటి అధ్యక్షులు శ్రీ వి. నరసింగరావు యీ బ్రిడ్జి నిర్మాణానికి, మిక్కిలి కృషి చేశారు.

వాణిజ్య భూమి

సిర్పూర్ పేపర్ మిల్లు వాటాల ధర స్వల్పంగా పెరుగుదల

హైదరాబాద్, సెప్టెంబర్ 23 (పి.టి.ఐ.)

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజిలో నేడు ఒక్క సిర్పూరు పేపరు మిల్స్ వాటాల అమ్మకం మాత్రమే జరిగింది. సిర్పూర్ పేపర్ వాటాల ధర రు 12-45తో ప్రారంభమై ముగింపు సమయానికి రు. 12-48కు పెరిగినది

ముగింపు ధరలు

అల్కలీస్:- ఆజమ్‌జాహి 69-00, డి.సి.ఎమ్. 78-00 యం.యస్.టి 1-75 సర్ సిల్క్ 8-95, ఉస్మాన్ షాహి 45-00, ఆల్విన్ మెటల్స్ 10-37, కన్‌స్ట్రక్షన్ 31-50 కెమికల్ పారమ్ 21-25, కెమికల్ ఫెర్టిలైజర్స్ 10-00 ఐడియా కెమికల్స్ 4-12, నిజామ్‌సుగర్ 59-10 పింగళి 10-40 వజీర్ సుల్తాన్ 32-00, రోలర్ ఫ్లోర్ 3-31, హైదరాబాద్ పాటరీస్ 11-20 పిర్ పూర్ పేపర్ 12-48 తుంగభద్రా 7-50 ఆస్బెస్టాస్ సిమెంట్ 18-75.

ప్రెఫరెన్స్:- యస్. యస్. రైల్వే 5 శాతం 220-00, 6 శాతం 24-00 నిజాం సుగర్ 5 శాతం 24-00 4 శాతం 19-00, సిర్పూర్ పేపర్ 6 శాతం 80-55, సర్ సిల్క్ 6 శాతం 92-00, వజీర్ సుల్తాన్ 7 శాతం 98-00.

సెక్యూరిటీలు:- యస్.జి.పి. నోట్లు రెండున్నర శాతం 82-50.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

ముగింపుధరలు:— కాలా అనవరి 139-25, ఇండియన్ అలకలి 28-52 బొంబాయి డయింగ్ 63-00 సెంట్రల్ ఇండియా 112-00, సెంచరీ 580-50. ఇండియా యునైటెడ్ అర్టినరీ 22-76 ఇండియా యునైటెడ్ 2-60 కోహినూర్ 315-24, స్టాండర్ 782-00 స్వదేశీ 216-00 ఎసిసి 149-00 తెలాపూర్ 198-50. బొంబాయి బర్మా 64-50,బి.బి. కెమికల్ 2-90. ఇండియన్ కాపర్ 5-00 కేమన్ రేయన్స్ 356-00. హిందూ మోటార్స్ 18-12, ప్రేమ్‌ఆటో 104-00, ప్రేమ్ కన్‌స్ట్రక్ట్ 147-50 స్కిందియా 12-12, కాలా కెమికల్స్ 17-20 కాలాలో కోమోటివ్స్272-50 ఓల్టాస్ 252-50, ముకుంద్ పేపర్స్ 17-56, ఖటావ్ 210-00. కాలామిల్స్58-20 ఒరిస్సా సిమెంట్స్ 13-76. శివ రావూర్ 19-76, కాలాఆయిల్స్ 69-50, బాల్ చందగాల్ 147-00, సేమన్ ఎస్కో 246-50.

కలకత్తా మార్కెట్

ముగింపుధరలు ఇండియన్ వెరన్స్ 23-50, టెక్స్‌మాకో 25-00 గెస్ట్ కీన్ 24-00, ఇండియన్ కాపర్స్ 5-05. హాలాజాట్స్ 18-56. బిల్లాస్ 32-66 ఓరియంట్ పేపర్ 36-05, శ్రీ గోపాల్స్ 24-12, హిందూ మోటార్స్ 17-84, ఇండియన్ కేబిల్స్ 35-37 రోటాస్ 12-19 పైపూర్ ఉద్యోగ్ 11-44 టెక్ కాట్ 11-44 ఒరిస్సా సిమెంట్స్ 13-94 డన్‌లప్ రబ్బర్స్ 33-25.

మద్రాస్ మార్కెట్

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వాటాల ధరలు నేడు హెచ్చు ముఖం పట్టాయి.

ముగింపు ధరలు:- డక్కన్ సుగర్స్ 10-42, బ్లూమౌంటయిన్స్ 2-63 కోచిన్ మలబార్స్ 6-10, కన్సాలిడేటెడ్ కాఫీ 18-75 టంగ్‌స్టీన్ 4-45, పెరియకరము రైల్ 3-67, లక్ష్మి 438-50, మధుర 82-50 సౌత్ ఇండియా విస్కోస్ 131-00, తిరువాన్కూర్ రేయన్స్ 23-60. అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 17-25, అశోక్ లీలాండ్స్ 7-50 దాల్మియా సిమెంట్స్ 12-41, ఇండియా సిమెంట్స్ 5-73, మెట్టూర్ కెమికల్స్ 13-65.

ప్రభుత్వ సెక్యూరిటీలు:- 3 శాతం 71-00; 3 శాతం-1966 - 63-50 3 శాతం-1964-98-64, మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 శాతం 1973-99-97, 1967-98-76,1968-78-70

బ్యాంకులు

ఇండియన్ బ్యాంకు 107-00 కెనరా బ్యాంకు 81-75, ఇండియన్ ఓవర్ సీస్ 145-50,పాండ్యన్ 27-00. పంజాబ్ నేషనల్ 18-87.

మగర్సి:- కాఫీ 105-00 ఇండియా 8-65, కె. మరియు సి. పి. 23-00 కోటారి 7-00, తిరువాన్కూర్ 7-15.

ప్లాంటింగ్స్:-రబ్బర్ -కైలాస్ 6-09 మెర్కారా 7-94, ఆలంగోడ్ 2-43, తిమంబారి2-10,తిరువాన్కూర్ 11-12 వైకుండమ్ 30-50.

రబ్బర్, టీ—మిడ్‌లాండ్ 11-25 టాసికల్ 19-15, వెలిసులై 5-25 ఉడ్‌లాండ్ 7-85.

తేయాకు:-దేవమోల 24-39, హారిసరియా 11-37 హోలాండ్ 14-40, కలాసా 4-25, పార్క్‌సైడ్ 24-82 రాలీ మొదీ 20-90, తలయార్ 2-10 యునైటెడ్ నీలగిరి 23-70.

తేయాకు, కాఫీ:- చంద్రమలై 2-25 చంద్రాఫీమ్ 4-45, నీలమలై 0-95,

కాఫీ-టీ ఆరోగ్య వైద్య సిబ్బంది వర్కింగ్ ప్రెసిడెంటు రాజీనామా

తిరస్కరిస్తూ కార్యవర్గ నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబర్ 22 (ఎ.ఎస్.ఎస్)

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్యశాఖల శిబ్బంది యూనియన్ (ఐ.ఎన్.టి.యు.సి.) కేంద్ర కార్యవర్గం, నిన్న రాత్రి యూనియన్ ప్రెసిడెంటు శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షతన సమావేశమై, యూనియన్ వర్కింగు ప్రెసిడెంటు శ్రీ ఎం. ఎం. హషీం ఎం.ఎల్.సి. రాజీనామాను, సిబ్బందియొక్క కార్మికులయొక్క ప్రయోజనాలు దృష్ట్యా ఎకగ్రీవంగా తిరస్కరించారు.

కార్మికులలో మాతనవ్యవస్థ ఏర్పడవలసిన అగత్యాన్ని గురించి శ్రీ జి. వెంకటస్వామి ఉపన్యసించారు.

పట్టభద్రులకు అప్రెంటిస్ షిప్

న్యూఢిల్లి, సెప్టెంబరు 23

ఎర్ ఇండియా భారతీయ విమాన మార్గాల సంస్థ హిందుస్తాన్ విమాన నిర్మాణ కర్మాగారం వంటి మానవయానికి సంబంధించిన సంస్థలలో పని చేస్తున్న ముగ్గురికి, పట్టభద్రులకి శిక్షణ అప్రెంటిస్ షిప్పులను మంజూరు చేసామని రోల్స్ రాయిస్ లిమిటెడ్ కంపెనీ లండన్) తెలిపింది

అభ్యర్థులను యజమానులు నామినేట్ చేయాలి. వారు మెకానికల్ ఇంజినీరింగులోగాని లేదా దానికి సన్నిహిత సంబంధమున్న రంగంలో గానీ బి. ఇ. డిగ్రీ కలిగివుండి 1964 సెప్టెంబరు 1వ తేదికి వారి వయస్సు 35 సంవత్సరాలకు తక్కువగా వుండాలి

ఈ అప్రెంటిస్ షిప్ రెండు సంవత్సరాలపాటు వుంటుంది దీన్ని మంజూరు చేసి వారికి సంవత్సరానికి 725 పౌన్లు యిస్తారు. విమానం మీద ప్రయాణానికి అయ్యేఖర్చును రోల్స్ రాయిస్ కంపెనీ భరిస్తుంది

1963 అక్టోబరు 31 లోగా అందేటట్టుగా నిర్ణీత ఫారాలమీద దరఖాస్తులను న్యూఢిల్లీలోని వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపాలి.

రహదారుల సమస్యలపై కేంద్ర సమావేశం

వచ్చే నవంబర్‌లో చండీఘడ్‌లో ఏర్పాటు

న్యూఢిల్లి, సెప్టెంబర్ 23

భారతదేశంలో రహదారుల విషయాలు ఆలోచించే సంస్థ మహానభ 27వ సమావేశం ఈయేడు నవంబరు28 నుంచి 30 వ తేదీవరకు చండీఘడ్‌లో జరుగుతుంది.

మనూరు 400 మంది హైవేస్ ఇంజనీర్లు భారతదేశం నలుమూలలనుంచి రాగలరని, విదేశాలలోని సాంకేతిక సంస్థల తాలూకు ప్రతినిధులు కొంత మంది. దీనికి హాజరు కాగలరని, తెలుస్తున్నారు.

హైవేస్ ఇంజనీరింగ్,తత్సంబంధమైన అంశాలపై వ్రాయబడిన సాంకేతిక వ్యాసాలపైనా, ప్రామాణిక మైన డిజైన్లు మొదలైన వాని పైనా ఈ సమావేశంలో చర్చ జరుగుతుంది. కిందటేడు దేశంలోని వివిధ రోడ్డు పరిశోధనా సంస్థలలో రోడ్డు విషయంలో నిర్వహించబడిన పరిశోధనలను గురించి గూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

రాష్ట్రాలకు చెందిన చీఫ్ ఇంజనీర్లు సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు తాలూకు చీఫ్ ఇంజనీర్లు సైనిక ఇంజనీరింగ్ సర్వీసుల ప్రతినిధులు

ప్రస్తుతం రోడ్డు విషయంలో యెదురౌతున్న సమస్యలను గురించి, రోడ్లకు సంబంధించిన విభాగాలు, కార్యక్రమాలను గురించి చర్చిస్తారు.

గుంతకల్ స్కూలులో ఆంగ్లభాషా సంఘం ప్రారంభోత్సవం

గుంతకల్, సెప్టెంబర్ 28

స్థానిక యస్.కె.పి. హైయ్యర్ సెకండరీస్కూలు ఆంగ్లభాషా సంఘపు ప్రారంభోత్సవం గత గురువారంనాడు జరిగింది. అనంతపూర్ ఇంజనీరింగ్ కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ ఎ. జయతీర్థ ప్రారంభోపన్యాసం చేశారు బుక్కరాయసముద్రం జిల్లా పరిషత్ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ హెచ్. యస్. వి. రమణ అధ్యక్షత వహించారు.

లవంగాలు	275-00

నూనె గింజలు రెడి

వేరుసెనగ పెద్దది	48-50
నిజాం	49-00
కోరమండల్ రెడి	50-00

నూనెగింజలు (బాయిదా)

అవిసె పెద్దవి	88-25
చిన్నవి	86-50
ఆముదాలు (మదాసు)	81-62
" పెద్దవి	80-62
వేరుసెనగ నూనె రెడి	19-66
అవిసెనూనె	15-75
ఆముదం (మొదటిరకం)	15-70
" (రెండవరకం)	14-50
మిర్యాలు	153-00
కొబ్బరినూనె	28-62

నాలుగవ ప్రణాళికలో 100 కోట్ల ఖర్చుతో సంక్షేమ పథకాలు

పరిశీలక బృందం సిఫారుసులు

న్యూఢిల్లి, సెప్టెంబర్ 23

చతుర్థ ప్రణాళికలో ప్రాంతపరిశ్రమ సంక్షేమ సౌకర్యాల కల్పనకు కనీసం రూ. 100 కోట్ల మొత్తం అవసరమవుతుందని సాంఘిక సంక్షేమ పథకాల పరిశీలక బృందం సూచించింది రెండు రోజులపాటు జరిగిన యీ సమావేశం శుక్రవారంనాడు ఆఖరయింది.

కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ సంయుక్త సలహాదారు, శ్రీ ఆర్. కె. కపూర్ యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

దేశ జనాభాలో సంక్షేమ సౌకర్యాలు అత్యధికంగా అవసరమయ్యే వర్గాలను మొదట నిర్ణయించవలసివుందని యీ బృందం సూచించింది. స్త్రీలకూ, బాలలకూ, వయోవృద్ధులకూ, శారీరకంగానూ, మానసికంగానూ, అశక్తులైనవారికీ విద్యార్థిదశ పూర్తయిన యువజనులకూ సంక్షేమ పథకాలు రూపొందించాలని యీబృందం సిఫార్సు చేసింది.

ప్రతి రంగానికీ నిర్దిష్ట పథకాలను రూపొందించేందుకు యీ బృందం అయిదు ఉపసంఘాలను నియమించింది. ఈ బృందం యీ ఏడాది నవంబరు నెలాఖరుకి ప్రణాళికా సంఘానికి తాత్కాలిక నివేదికను సమర్పిస్తుంది.

సాంఘిక సంక్షేమ జాతీయ ప్రణాళికను రూపొందించడంలో స్వచ్ఛంద సంస్థల సహాయ, సహకారాలను కూడా స్వీకరించాలని యీ బృందం సూచించింది.

దేశంలో వివిధ ప్రాంతాలలో సాంఘిక సంక్షేమ రంగంలో కృషి చేస్తున్న అనుభవజ్ఞ ప్రవీణులు యీ సమావేశానికి హాజరయ్యారు.

సహకార సంస్థల ప్రముఖ పాత్ర

న్యూఢిల్లి సెప్టెంబర్ 28

అవసరార్థ ధరలు పడిపోకుండా నిలకడగా ఉండేందుకు తలపెట్టిన పథకాన్ని అమలు కూడా కొనసాగిస్తూనే ఉండాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది. వస్తుత పంటకాలంలో 18 లక్షల మణుగుల బియ్యమును కొనగలమని ప్రభుత్వం ఆశిస్తోంది.

ఈయేడు బియ్యం పంటకాలంలో ప్రభుత్వ వ్యాపార సంస్థ జనము పండే రాష్ట్రాలలో ఒక్క సహకార సంఘాల నుంచి మాత్రమే 4 లక్షల 10 వేల మణుగుల జనసరాలను కొన్నది ఇది కొన్ది మొత్తమే అయినప్పటికి ఉత్తర ప్రాంతాలలోని జనసరాల ఉత్పత్తి జరిగే కేంద్రాల్లో ధరలు పెరగటానికి దోహదమయింది,ఈ యేడు ఇంకా ఎక్కువగా జనసరాల కొనడం జరుగుతుంది.

సహకార సంఘాలు జనము కొనుక్కోటానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ వ్యాపార సంస్థ దేశ ఆర్థిక సహాయాన్ని చేయించటానికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన యేర్పాటు చేస్తున్నది ఇందులోనే, ప్రభుత్వ వ్యాపార సంస్థ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పుడే సుమారు రూ 1 కోటి70లక్షలు యిచ్చింది.

ఈ జనసరార మూలంగా భారత దేశానికి ఎక్కువ విదేశ మారకం లభిస్తుంది.మన దేశంలో ముఖ్యమైన వాణిజ్య పంటలలో ఈ జనసరార ఒకటి. ఈగోధుమ్నుంచి విదేశాలకు ఎగుమతిఅయ్యే వస్తువుల విలువలో ఈ జనసరార వస్తువుల విలువ సుమారు ఎదవ వంతు వుంటుంది.ప్రథమ ప్రణాళికాలం నుంచి భారత దేశపు ఎగుమతులలో జనసరార ప్రాముఖ్యం బాగా పెరుగుతూనే వుంది.

తృతీయ పంచవర్ష ప్రణాళికాలంలో 18 లక్షల టన్నులూ చతుర్థ పంచవర్ష ప్రణాళిక కాలంలో 16 లక్షల టన్నులూ జనసరార వస్తువులు ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్ణయించి ముడి జనము ఉత్పత్తి 53 లక్షల దేశ నుంచి (1962-68)ఒక్కొక్క దేశు 400 పౌన్లు వుంటుంది. 1966-66 కు 62 లక్షల దేశ్లకు,చతుర్థ పంచవర్ష ప్రణాళికాలం అంతానికి 75 లక్షల దేశ్లకు పెరగవలసి వున్నది.

ఈ లక్ష్యాలను సాధించాలంటే ఉత్పత్తి క్రమంగా పెరగటం అవసరం. ధరలలో ఒడుదుడుకుల మూలకంగానే జనము ఉత్పత్తిలో గూడా హెచ్చు తగ్గులు యేర్పడుతున్నాయని విన్నవించారు. ధరలు స్థిరంగా వుంటే ఉత్పత్తి క్రమంగా పెరగగలదని దీని అర్థం. ధరలను మస్థిరం చేయటానికి భారత ప్రభుత్వం జనసరార విషయంలో సహకార పద్ధతిమార్కెటింగ్‌ను పెంపొందించాలని నిశ్చయించింది.

జనము కొనండంటే అతడు తాను పండించిన జనమును యింటికి దగ్గరలోనే లేదా ప్రాథమిక మార్కెట్టులోనే విక్రయిస్తాడు పరోక్షంగా పాటి జనము మాత్రమే అతడు విక్రయించటానికి మధ్యదళారీ మార్కెట్టుకుతీసుకుపోతాడు దీని మూలంగా జనము పండించే వారికి ధర కిట్టదు.

జనము పండించే రాష్ట్రాలలో సహకార పద్ధతి మార్కెటింగ్ సంఘాలు 560 వరకూ నర్పడ్డాయి.ఇప్పుడు తీసుకున్న చర్యలాలు బాగుండడంవల్ల ప్రభుత్వ వ్యాపార సంస్థద్వారానే సరుకు కొనే పద్ధతిని ప్రభుత్వం విస్తృతపరిచింది

"భారతదేశంలో వినోద యాత్రలు" జనరల్ కరియప్ప రేడియో ప్రసంగం

హైదరాబాదు, సెప్టెంబరు 22

1968 సెప్టెంబరు 24 రాత్రి 8-30 గంటలకు ఢిల్లీ కేంద్రం నుంచి జనరల్ కె. యం. కరియప్ప భారతదేశంలో విహారయాత్రలు అన్న విషయంపై ఆంగ్లంలో చేసే ప్రసంగాన్ని హైదరాబాద్ కేంద్ర రిలే చేస్తుంది శ్రీమతి వి. ఇ. దయాగాత్ర సంగీతం హైదరాబాదు, వి. కేంద్రంనుంచి వినవచ్చును.

ఆదిలాబాదు జిల్లాలో అధిక వర్షాలవల్ల 40 గ్రామాలకు దెబ్బ

ఆదిలాబాద్, సెప్టెంబరు 23 (ఎ.ఎన్.ఎస్)

ఆదిలాబాద్ జిలాలో 5 వారాలుగా తంకరిసిన భారీవర్షాలకు తీవ్రంగా గురిఅయిన సుమారు 40 గ్రామాలలో ప్రభుత్వం ఇతర అనధికార సంస్థలు ఏర్పాటుచేసిన సహాయ కార్యక్రమంతో పరిస్థితి క్రమంగా యథాస్థితికి వస్తున్నది.

నిరాశ్రయులైనవారికి ధనసహాయ పడుతున్నది బురదతో నిండిన లను తిరిగి వ్యవసాయానికి వీలు టు చేస్తున్నారు.

ఆదిలాబాద్ బ్లాక్ డెవలప్ టు కార్యాలయంలో రైతులకు నాలను అప్పుగా ఇస్తున్నారు. పోయ కార్యక్రమాలలో ఆహారం, లు పంచిపెట్టారు. ఈ సహాయ క్రమాలకు అవేక్షణ చేస్తున్నది బాకలు సహాయంచేశారు. ఆదిలాబాదు కొందరు వర్తకులు ఒక్కరోజున రూపాయలు విలువైన వస్త్రా చించి పెట్టారు.

లాక్టర్. శ్రీ సర్వింగ్ కాల అధికారులు, పాస్లు మెంటు సభ్యుడు విశాల్ రావు భారత ప్రాంతాలలో టించివచ్చారు, పాడై పోయిన పంటలు పునర్నిర్మించి రహదారులను పునర్నిర్మించడానికి పథకాలను రూపొందించారు.

సుల్తానాబాద్ ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం

తొమ్మిదవ వార్షిక మహాసభ

సుల్తానాబాద్, సెప్టెంబర్ 22

ఇటీవల శ్రీ చెట్టిరాజమల్లు అధ్యక్షత పై సంఘం యొక్క 9 వ వార్షిక సభ జరుపబడినది. ఈ సభకు 41 పశ్చిమధులు హాజరైనారు. సత్యంరావు సీనియర్ ఇన్స్పెక్టర్ సీర్స్, పాల్గొన్నారు. సం గంటల 8 లకు సహకార జెండా శోభాలక్ష్మి పి. గంగారాంచే గావించబడినది. మధ్యాహ్నం 2 గంటలకు సభ శ్రీ పి. రాంచందరావు ప్రారంభిస్తూ ప్రభుత్వం వారు సహకారం చేయుచున్న ఆర్థిక సహాయము పారిశ్రామికులకు వివరించారు.

మరియు శ్రీ మధుసూదన్, వి. కొమరయ్య కరీంనగర్ జిల్లా వెనుకబడిన తరగతుల ఆర్థిక సంక్షేమ సంఘ కార్యదర్శి వక్తలు ఉపన్యసించిన తర్వాత మహాసభ కార్యక్రమము ఆరంభించబడినది. కార్యదర్శికి నివేదిక జ్యాలెన్సు షీటు చదివి వినించగా ఈ సభ ఆమోదించినది. 1963-64 సంవత్సరమునకు అధ్యక్షుడు శ్రీ పి. రాంచందరావు గారు తీర్మానములు

సంఘ పరిధిలో ఉన్న జూలపల్లి, అప్పాయపురం, కాగజల్లి, రామయ్యపల్లి, రామాలపల్లి, పావనపల్లి, రాట్నాలపల్లి, గామాల సభ్యులకోసం పై సంఘం ఎండి వెరుచేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించారు.

మన భారతదేశముపై దాడి చేసిన వారు జరిపిన దాడిని ఈ మహాసభకు వివరముగా చెప్పి అట్టి తీర్మానము మేమందరము అవగాహన చేసుకొన మన ప్రభుత్వమునకు అండదండగా యుండి మేముచేసే కఠిన్య ఉత్పత్తి కుక్కువగా చేసి మన సరిహద్దులలో పోరాడే సైనికులకు సంపూర్ణ సహకారము చేయుటకు మేమందరము సిద్ధముగా ఉన్నట్టు ప్రభుత్వమునకు తెలుపుతూ తీర్మానించబడినది.

1963-64 సంవత్సరమునకు నూతన కార్యవర్గమునకు ఈక్రింద వారు ఏకగ్రీవముగా ఎన్నుకోబడారు శ్రీ చెట్టి రాజమల్లు అధ్యక్షులు కుంటలింగయ్య ఉపాధ్యక్షులు, నారాయణ కార్యదర్శి జి ఎర్ర అయిలయ్య, కోశాధికారి బి విరయ్య, సభ్యులు శ్రీ. వెంకయ్య వై, ఓలయ్య వి రాజమల్లయ్య. వి భూమయ్య కార్యక్రమము పాయింటు రిగ్ అలకు శ్రీ వి లింగేశం (కాగజ్ నగర్ ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం లిగోడు) వందన సమర్పణతో ముగిసింది.

నాటారం నీ ఉద్యోగుల నిరసన సమ్మె

హైదరాబాదు సెప్టెంబరు 23 (ఎ ఎన్ ఎస్)

అఖిల భారత నాటా దుకాణాల ఉద్యోగుల ఫెడరేషన్ ఆదేశం ప్రకారం నిరసన సూచిగా ఈ నెల 25 నుండి నాటారు పోలీసు సేల్ డిపో కేంద్రం మరమ్మతు పాలలో పనిచేసేవారు రేపు నిరసన మ్మె చేశారు

జీతాల హెచ్చింపు పెడరేషన్ కు గుర్తింపు పాటి చేయడానికి వీరు ఈ సమ్మె చేశారు

ఓలక్ రోడులో ఉన్న విశ్రాంతి గృహంలో వీరు సమావేశమై ఈ కింద పేర్కొన్న విధానాలను ఖండిస్తూ తమ కోరికలను వెంటనే తీర్చాలని అభ్యర్థిస్తూ తీర్మానించారు

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, M.A., Editor: Gora Sastry.

సమాజ వికాసాభివృద్ధి కృషిలో గ్రామ విద్యా సంస్థల పాత్ర

గ్రామ ఉన్నతవిద్యా జాతీయ సంస్థ స్థాపనకు సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23

లోపన, పరిశోధన విస్తరణ, అర్థతల నిర్ణయం, పరీక్షా విభాగాలలో మొత్తం 5 శాఖలుగల జాతీయ ఉన్నత విద్యాసంస్థను నెలకొల్పాలని జాతీయ విద్యాసంస్థల డైరెక్టర్ల సమావేశం సిఫార్సుచేసింది. ఈ సమావేశానికి కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ అధ్యక్షత వహించారు.

జాతీయవిద్యాసంస్థలు స్వతసిద్ధంగా అభివృద్ధిచెందడానికి ప్రస్తుత గ్రామ ఉన్నత విద్యామండలి, పరీక్షా నిర్వహణ సంస్థను స్వయం నిర్ణయాధికారాలు గల సంస్థగా మార్చుచేయాలనీ, ప్రతి రాష్ట్రానికి ఒకగ్రామ ఉన్నతవిద్యాసంస్థ వుండాలనీ ఈ సమావేశం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ప్రస్తుత వ్యవసాయ విద్యా కోర్సును డిగ్రీ స్థాయికి పెంచాలనీ, నెలకొల్పనున్న గ్రామ ఉన్నత విద్యా జాతీయ సంస్థకు విస్తరణ పరిశోధనా శాఖలను కూడా చేర్చాలనీ ఈ సమావేశం సిఫార్సు చేసింది.

జాతీయ అవసరాల దృష్ట్యా గ్రామ ఉన్నత విద్యాసంస్థలను పటిష్ఠం చేసి నందుకూ, సైనిక సర్వీసులోకి వెళ్ళే విద్యార్థులకు సౌకర్యాలు కల్పించినందుకూ ఈ మండలి ప్రభుత్వాన్ని ప్రశంసించింది. గ్రామీణగ్రామ విద్యాసంస్థలో పెద్దు ఇన్సుపెక్టర్లకు ఉన్నత విద్యా కోర్సు ఏర్పాటుచేయాలనీ అధ్యాపక శిక్షణతో పాటు పారాణ విద్యను బోధించే కోర్సు రాష్ట్ర ప్రభుత్వాల మోదంతో యితర సంస్థలకు కూడా వర్తింప చేయాలనీ మండలి సూచించింది.

నగరంలో నేడు

గురజాడ అప్పారావు శతజయంతి సంవత్సరంలో ఆంధ్ర విశ్వహితాభివృద్ధి సంస్థ ప్రచురితమైన "యూనిటీ" ప్రత్యేక సంచికను రామగిరి వర్మర్ శ్రీ ఎస్.యం. శ్రీ వరేశ్ పాయింట్ 6 గంటలకు నారాయణగూడా వై.యం.సి.ఏ. హాలులో ఆవిష్కరిస్తారు. విద్యామంత్రి శ్రీ పి. వి. జి రాజు గ్రంథావిష్కరణ సభకు అధ్యక్షత వహిస్తారు.

అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవం

నవంబరు 11 తేదీన భారత ప్రధానమంత్రిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 23

గతసంవత్సరం మనదేశ సరిహద్దులపై శత్రువుల దురాక్రమణ జరిగిన కారణంగా వాయిదా పడిన 8వ అంతర్విశ్వ విద్యాలయ యువజనోత్సవం ఈ సంవత్సరం 1968 నవంబరు 11వ తేదీ నుంచి నవంబరు 18వ తేదీ వరకు న్యూఢిల్లీలో తల్కటోరా ఉద్యానవనంలో జరుగుతుంది. ఈ ఉత్సవంలో 40 విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొంటారని ఆశిస్తున్నారు.

గతంలో జరిగిన అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాల మూలంగా వివిధ విశ్వవిద్యాలయాల నుంచి వచ్చే యువతీ యువకులు ఒకచోట కలుసుకొని, ఒక వారం రోజులపాటు కలిసి మెలిసి గడపడానికి మంచి అవకాశం కలిగింది. ఈ ఉత్సవ కార్యక్రమాలు అయేటికాయేడు చాలా మెరగవుతూ వచ్చాయి, ఇప్పుడు విటిల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఉండడమేగాక ఉదయం పూట చర్చలు వాగ్వివాద పోటీలు, ప్రదర్శనాలు ఏర్పాటుపుతున్నాయి. 1968 నవంబరు 15వ తేదీన దీపావళి పండుగవాడు అందరూ కలిసి పాల్గొనే ఒకప్రత్యేక కార్యక్రమం కూడా ఏర్పాటు కాగలదని ఆశించబడుతోంది.

కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ విశ్వవిద్యాలయాలకు పంపిన ఒక లేఖలో ఈ ఉత్సవంలో పాల్గొని, ఈ జాతీయ ఉత్సవాన్ని విజయవంతం చెయ్యవలసిందిగా ఆయా విశ్వవిద్యాలయాలను కోరడం జరిగింది.

1968 నవంబరు 11వ తేదీన ఈ యువజనోత్సవానికి భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభోత్సవం జరుపుతారు.

నేడే మద్రాస్ లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ నాయకుని ఎన్నిక

మద్రాస్, సెప్టెంబరు 23 (పి. టి. ఐ)

మాజీ నాయకుని ఎన్నుకోవే నిమిత్తం మద్రాస్ లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ రేపు మధ్యాహ్నం ఇక్కడ సమావేశం కానున్నది.

ఈ సమావేశంలోనే శ్రీ కామరాజు తమ పదవికి రాజీనామా చేస్తారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పరిశీలకుల హోదాలో శ్రీమతి ఇందిరా గాంధీ ఈ సమావేశానికి హాజరవుతారు.

గాంధీ జయంతి అయిన వచ్చే నెల 2వ తేదీన మాజీ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయవచ్చు.



"అత్యవసర పరిస్థితిలో యువజనుల పాత్ర" అనే అంశంపై కరీంనగరంలోని సమాచార కేంద్రంలో సెప్టెంబర్ 15వ తేదీన హైస్కూల్ విద్యార్థులకు తెలుగులో వ్యాసరచన పోటీ జరిగినది. ఈపోటీలో ముగ్గురు విద్యార్థినులతో సహా మొత్తం ఆరుగురు పాల్గొన్నారు

పి. సి. సి అధ్యక్షపదవీ స్వీకరణకు గోపాలరెడ్డి విముఖత

(1వ పేజీ తరువాయి)

లలో తొలిజట్టులో కూడా నేను ఉన్నాను అంతకుముందు మధ్యలో రాజాజీ మంత్రివర్గంలో సభ్యుడుగా ఉండగా 1939లో కాంగ్రెస్ ఆదేశంపై రాజీనామా చేసినవారిలో నేను ప్రథముడిని. కామరాజ్ పథకంకింద కూడా పార్టీకి నేవ చేయవలసిందిగా ఆదేశం పొందిన తొలిజట్టులో కూడా నేను ఉన్నాను, అని ఆయన అన్నారు.

20 సంవత్సరాల కాలంగా అధికారంలోను కాగాగారాలలోను గడిపిన పిమ్మట తిరిగి ప్రజల నట్టనడుమకు రాగలగడం హర్షదాయకమే అని ఆయన అన్నారు.

ఆంధ్ర కాంగ్రెస్ నాయకులతో చర్చలు

భవిష్యత్కార్యక్రమం గురించి ప్రశ్నించగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ నాయకులతో తాను సమాలోచనలు జరుపుతున్నట్లు శ్రీ గోపాలరెడ్డి వివరించారు. కాబోయే కాంగ్రెస్ కార్యకర్తలను కూడా తాను కలుసుకుంటానని, వెలుకు పడి రోజులపాటు రాష్ట్రవ్యాప్త పంగాపర్యటనలు జరపాలని కూడా యోచిస్తున్నానని ఆయన తెలిపారు.

ప్రజల అభిమానాలను ఆశయాలను ప్రభుత్వానికి ప్రభుత్వ విధానాలను ప్రజలకు అవగాహన పరచడమే తన ప్రధాన కార్యక్రమం కాగలదని శ్రీ గోపాలరెడ్డి వివరించారు పరిపాలనా వ్యవహారాలలో కానీవిధంగాను ప్రమేయం పెట్టుకోబోనని అలాంటి పద్ధతికే పూర్తిగా స్వస్తి చెప్పాలనీ, అయితే ప్రజల సాధనిక కష్టనిష్ఠురాలను ప్రభుత్వ దృష్టికి కొనిరావడానికి మాత్రం తాను వెనుకంజ వేయనని ఆయన అన్నారు.

1920లోనే గాంధీజీ ఉపదేశాను సారం విద్యాబ్యాసానికి స్వస్తి చెప్పిన కాంగ్రెస్ వాదులలో నేడు జీవించి ఉన్నది తానూ పార్లమెంటు సభ్యుడు శ్రీ యమ్. తిరుమలరావు మాత్రమే అని ఆయన అన్నారు. ఆ విధంగా ఆంధ్రా కాంగ్రెస్ వాదులలో సముచిత ప్రతిపత్తిని తాను కొనసాగించుకో గోరుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఇంత వరకు శ్రీ సంజీవయ్య శ్రీ సంజీవ రెడ్డిలతో తనకు స్నేహ సంబంధాలున్నాయనీ, వారిరువురి మధ్య సామరస్యాన్ని, సభ్యతను పెంపొందించడానికై తాను కృషిచేయగలనని ఆయన అన్నారు. విమానాశ్రయంలో తనకుస్వాగతమివ్వడానికి వచ్చినవారిలో ఇరువర్గాలవారు ఉండడంతనకు అపరిమితంగా ప్రోత్సాహం కలిగించిందనీ, మంత్రిగా కూడా తనకు ఇదే విధమైనసత్కారం జరగలేదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ వాదుల సమైక్యతకు కృషి

"ప్రస్తుతమంగా నా పార్టీ వారిని సమైక్య పరచగోరుచున్నాను సమైక్యత క్రమశిక్షణ అనేవే మన మంత్రాలుగా ఉండాలని శ్రీ జి. బ్రహ్మయ్యకు నేను ఇప్పటికే చెప్పడం జరిగింది. కాంగ్రెస్‌లో గ్రూపులు, ముఠాలు ఉండరాదు" అని ఆయన అన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లోని రెండు వర్గాలను ఏ ప్రాతిపదికపై సమైక్య పరచగోరు తున్నారని ప్రశ్నించగా ఈ నెల 26 వ తేదీన ఇక్కడికి రానున్న శ్రీ వై. బి. చవాన్ ఏమిచేయనున్నారనే దానిని తాను ఊహించి చెప్పదలచలేదని శ్రీ గోపాలరెడ్డి అన్నారు.

తిరిగి పదవులను చేపట్ట దలచలేదు

అధికారంలో ఉన్న వర్గం కోరే పక్షంలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని స్వీకరిస్తారా అనిప్రశ్నించగా ఒకపదవిని (కేంద్రమంత్రి పదవి) త్యజించి తిరిగి మరో దానిని స్వీకరించడ మెందుకు అని ఆయన అన్నారు. "అటువంటి బాధ్యతల నుండి స్వేచ్ఛగా ఉండగోరుతున్నాను" అని ఆయన వివరించారు.

పదవీ వ్యామోహమే కాంగ్రెస్‌కు పట్టినపీడ

పదవీ వ్యామోహం, అధికార పదవులకోసంప్రాకులాట అసలే కాంగ్రెస్‌కు పట్టిన పీడ అని ఆయన అన్నారు. పూర్వపు పైతన్యం మందగించింది. అందుచేత కొందరు సీనియర్ కాంగ్రెస్ వాదులు పదవులను త్యాగంచేసి ప్రజల నడుమకు వెళ్ళి పార్టీ కార్యకర్తలు మరుకుగా పనిచేసేలా చేయడం ద్వారా రాజకీయ జీవనవరదానిని జీవనం చేయవలసిన అవశ్యకత వర్ధిల్లవలసిన ఆయన అన్నారు.

ప్రజలపై కామరాజ్ పథకం ప్రభావం ఉండగలదని ఆయన అన్నారు.

కామరాజ్ పథకంపై శ్రీయస్. కె పాటిల్ ప్రకటించిన అభిప్రాయాలపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు. అయితే మంత్రివర్గ సభ్యులలో ఎవరిని ఎప్పుడైనా తొలగించే అధికారం ప్రధానికి ఉన్నదనీ, అందుకోసం డొంక తిరుగుడి పద్ధతులను అనుసరించవలసిన అవసరంలేదని ఆయన వివరించారు. కామరాజ్ పథకం ద్వారా ప్రధానికి రాష్ట్ర ముఖ్యమంత్రులను తొలగించే అధికారం మాత్రమే అదనంగా సంక్రమించినదని ఆయన వివరించారు. ఎ. ఐ. సి. సి ఈ పథకాన్ని పక్షగ్రీవంగా, ఏకగ్రీవంగా వ్యతిరేకించకుండా ఆమోదించిందని ఆయన అన్నారు.

ఈ పథకం అమలు జరపడంలో పర్టిపాలన యంత్రాంగం బలహీన పడటమటూ సంభవిస్తే అది వ్యక్తులమార్పువల్ల తాత్కాలికంగా కలిగినదే అని ఆయన వివరించారు.

ఆహ్వానీయ వ్యక్తులను వదిలించుకోవడానికి ప్రధాని నెహ్రూ కామరాజ్ పథకాన్ని పాధనంగా ఉపయోగించుకొన్నారని కొన్ని వర్గాలవారు చేస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ ప్రధాని న్యాయంగానే దానిని పెక్కు పర్యాయాలు ఖండించారని శ్రీ గోపాలరెడ్డి వివరించారు. "ఒక విధంగా మిమ్ములను చూచి వారు అసూయపడుతున్నారు. ప్రజలదృష్టిలో మీకు గౌరవం పెంపొందుతుంది. అయితే మేము తిరిగి మిమ్మురప్పించవలసిరావచ్చు" అని ప్రధాని అన్నారని ఆయన పేర్కొన్నారు.

మీ రాజీనామా ఆమోదించడానికి వి.వి.ఎ ఒప్పందానికి సంబంధమేమైనా ఉన్నదా అని ప్రశ్నించగా తన రాజీనామాను కామరాజ్ పథకానికి అనుగుణంగా మాత్రమే ఆమోదించారనీ, రాజీనామాలను ఆమోదం పొందిన వారిలో తాను లేకపోయిఉంటే తనకు వ్యథ కలిగిఉండేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో తన కార్యక్రమంపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పి.సి.సి అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ప్రభృతులతో శ్రీ గోపాలరెడ్డి నేడు రెండు గంటలపేపు చర్చించారు.

రేపు గాంధీభవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తారు. రేపు రాత్రి ఇక్కడి నుండి నెల్లూరుకు బయలుదేరి వెళ్ళి వచ్చే నెల 3 వ తేదీ వరకు ఆ జిల్లాలో పర్యటన జరుపుతారు.

నిరాహారదీక్షకు చక్కెరఫ్యాక్టరీకార్మిక నాయకుని నిర్ణయం

హైదరాబాదు, సెప్టెంబర్ 23 (ఎ. ఎన్. ఎస్)

అక్టోబరు 7వ తేదీలోగా తమ యూనియన్ కోరికలను తీర్చనిచోతాను నిరాహారదీక్ష సాగించగలనని ఐ.ఎన్.టి.యు.సి.కి అనుబంధమైన మెక్కర్ నగర్ యూనియన్ వైస్ ప్రసిడెంటు శ్రీ మంజీత్ సింగ్ నిజాంచక్కెర ఫ్యాక్టరీ యజమానులకు నోటీసు ఇచ్చారు.

ఒక వందకుపైగా కోరికలను పొందుపరచిన ఒక జాబితాను చేర్చి ఒక విజ్ఞప్తిని శ్రీ మంజీత్ సింగ్ ఫ్యాక్టరీ యజమానులకు అందజేశారు. ఈ నెల 21వ తేదీన లేబరు కమిషనర్ శ్రీ ఇ.వి. రామరెడ్డి మెక్కర్ నగర్ వచ్చినప్పుడు శ్రీ మంజీత్ సింగ్ కలిశారు.

నిజామ్ షుగర్ ఫ్యాక్టరీలో సుమారు 12 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. అక్టోబరు 3వ తేదీ నుండి చెఱకును గానుగాడడం ప్రారంభమౌతుంది.

హనుమకొండ విద్యార్థుల సమ్మె

వరంగల్, సెప్టెంబర్ 23 (పి. టి. ఐ)

హనుమకొండలోని బహుళార్థసాధక కోన్నత పాఠశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థిపై ఉపాధ్యాయుడు ఈ నెల 12వ తెయ్యి చేముకోవ్వాడని అంటూ అందుకు నిరసనగా గత రెండు రోజులనుండి సమ్మె చేస్తున్నారు.

విద్యార్థిని కొట్టిన ఆ ఉపాధ్యాయుడు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఆయన క్షమాపణ చెప్పే వరకు సమ్మె కొనసాగుతుందని వారు తెలిపారు. విద్యార్థులు తరగతులకు హాజరు కావడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

కలకత్తాలో టాక్సీ డ్రయివర్ల సమ్మె

కలకత్తా, సెప్టెంబర్ 23 (యు.ఎన్.ఐ)

పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నందుకు నిరసనగా కలకత్తాలో సుమారు 2 వేలమంది టాక్సీ డ్రయివర్లు నేటి మధ్యాహ్నం రెండుగంటలవరకూ టాక్సీలను నడపలేదు.

సమ్మె చేయవలసినదని టాక్సీడ్రయివర్లకు విజ్ఞప్తి చేయలేదని బెంగాల్ టాక్సీ అసోసియేషన్ స్పష్టీకరించింది.

నేటిమధ్యాహ్నం రెండు గంటల వరకూ టాక్సీలు నడపవలసిన డ్రయివర్లు నిరాకరించారని సంఘ ప్రతినిధి అన్నారు.

అధికోత్పత్తికి ప్రభుత్వ ప్రైవేటు రంగాల మధ్య పోటీ అవశ్యకత

శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23

పారిశ్రామిక, ఆర్థిక రంగాలలో దేశం తొందరగా పురోభివృద్ధి సాధించడానికి, ప్రభుత్వరంగానికి ప్రైవేటు రంగానికి మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండటం అవసరమని దేశ వ్యవహారాల మాజీ మంత్రి శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి అన్నారు.

అఖిల భారత బట్టల వర్తకుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, "అనియా దూర ప్రాచ్య ఆర్థిక వ్యవహార సంఘం వారి నివేదికను బట్టి, యీ దేశాల అభివృద్ధికి యీ రెండు రంగాలు చాలా అవసరం. ఈ రెండు రంగాల మధ్య సమానత్వం ఉండాలి" అని శ్రీ శాస్త్రి అన్నారు.

పెట్టుబడి డిమాండ్ కార్పొరేషన్ చాలా మంచి పని చేస్తోందని అని విదేశాలకు యినుపరాయి ఎగుమతులను చాలా వృద్ధి చేసిందని, స్థానికంగా ఉత్పత్తి అవుతున్నదాన్ని ఎగుమతి చేయటంలో వర్తకులు చేసిన కృషికి దోహదం చెయ్యటమే దానివని అని శ్రీ శాస్త్రి తెలియజేశారు.

నేడునూరు ఉన్నత పాఠశాల స్వయంపాలక దినము

నేడునూరు, సెప్టెంబరు 23

జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల నేడునూరిలో "స్వయంపాలక దినము" విద్యార్థులు జరుపుకొనిరి. 13 14 తేదీలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిసమితి అధ్యక్షులు ఎ. రామకృష్ణ ప్రధానోపాధ్యాయులుగాను, బి బాలరాజు, పి. ప్రభాకరెడ్డి బంట్రోతులుగాను ప్రవర్తించిరి. తమ పాఠశాలను తామే నడుపుకొనుటలో విద్యార్థిని విద్యార్థులు చూపిన ఉత్సాహమును, దాక్షిణ్యమును పాఠశాల ఉపాధ్యాయులు పరిశీలించిరి. ఉత్తమ ఉపాధ్యాయులుగా తమకు తమ నామర్యములు చూపిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రకటించుటకై పాఠశాల ఉపాధ్యాయ వర్గము తీర్మానించినది. ఉన్నత తరగతులకు బోధించుటలో ఉత్తములుగా గోపాలకృష్ణమూర్తి, జంగారెడ్డి, మాధ్యమిక తరగతుల ఉత్తమ ఉపాధ్యాయులుగా జంగారెడ్డి, శ్రీ. రాజేశ్వరరావు, ప్రాథమిక తరగతుల బోధకులలో ఉత్తములుగా సత్తార్ బేగ్, రామప్ప నిర్ణయించబడిరి.

ఉత్సవాంతములో జరిగిన సాహార్దసమావేశమునకు ప్రధానోపాధ్యాయులగు శ్రీ ఎవ.. వెంకటాచార్య అధ్యక్షత వహించిరి. అందు ఉపాధ్యాయ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి గురుశిష్యుల మధ్య ఉండవలసిన సంబంధమును గూర్చి చర్చించిరి. జాతీయ గీతాలాపనతో కార్యక్రమము మంగళాంతమైనది.

ఆదిలాబాద్‌లో వరద బాధితులకు కలెక్టర్ సహాయం

జిల్లాపరిషత్తు ప్రశంస

(ఆంధ్రభూమి విలేకరి)

ఆదిలాబాదు, సెప్టెంబర్ 23

ఇటీవల జరిగిన ఆదిలాబాదు జిలా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో, వరద బాధితులకు ధన, వస్తురూపములలో అవసరమైన సహాయం చేయడానికై జిల్లా కలెక్టరు శ్రీ వస్సంగరాజు చేసిన కృషిని తీసుకొన్న చర్యలను సభ్యులు ప్రశంసిస్తూ తీర్మానించారు.

ఆదిలాబాదు కలెక్టర్, జిల్లా అధికారులు ప్రముఖ అధికారులతో కలసి వరదల కాడికి గురిఅయిన ప్రాంతాలలో కాలినడకన పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు.

కలెక్టర్ చేసిన కృషిఫలితంగా హైదరాబాదు-బాంబాయ్ జాతీయరహదారిపైన, కడెం బ్రిడ్జిపైన్ వడ్డ గండ్లకు వెంటనే మరమ్మతులుచేసి మూడు రోజులలో ఈ రోడ్డుమార్గం యథాస్థితికి తిరుగురావడానికి వీలుకలిగింది.

నేడే మద్రాసులో లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ సమావేశం

మద్రాసు, సెప్టెంబరు 23 (పి. టి. ఐ)

మాజీ నాయకుని ఎన్నుకోవడానికి నిమిత్తం మద్రాస్ లెజిస్లేటర్ కాంగ్రెస్ పార్టీ రేపు మధ్యాహ్నం ఇక్కడ సమావేశం కానున్నది.

ఈ సమావేశంలోనే శ్రీ కామరాజు తమ పదవికి రాజీనామా చేస్తారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు పరిశీలకుల హోదాలో శ్రీమతి ఇందిరా గాంధీ ఈ సమావేశానికి హాజరవుతారు.

గాంధీ జయంతి అయిన వచ్చే నెల 2వ తేదీన మాజీ మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయవచ్చు.

కరీంనగర్‌లో ఆధునిక ప్యాకేజి పథకంపై గోష్ఠి

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, సెప్టెంబరు 23

ఈ జిల్లాలోని 15 బ్లాకులలో అమలు పరచనున్న ఆధునిక ప్యాకేజి కార్యక్రమాన్ని పురస్కరించుకుని అక్కడి పాలక జిల్లా కలెక్టరు శ్రీ బి. హెచ్. అన్వారి ఇటీవల పబ్లిసిటీ గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ అన్వారి ఉపన్యసిస్తూ యిలా చెప్పారు;

ఆధునిక వ్యవసాయదారులైన మంచి సాధనములు, నవీన పరికరాలు విరివిగా రపాయనిక ఎరువులు వినియోగించి సాంద్రతర వ్యవసాయాభివృద్ధికై కృషి చేయటంద్వారా వ్యవసాయోత్పత్తిలో విశిష్టఫలితాలు సాధించవచ్చును, ఈ జిల్లాలో వ్యవసాయాధారాలు పెంపొందించనిదే వ్యవసాయ కార్యక్రమాలు యీ పోకడ్యం లేకుండా అనుకున్నపరచటం సాధ్యం కాదు. వ్యవసాయశాఖలో ఎక్స్టెన్షన్ అధికారులను, బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులను ఉద్యోగిస్తూ, ఈ అవకాశాన్ని వినియోగించుకోనకపోతే వ్యవసాయరంగంలో ఈజిల్లా అభివృద్ధి చెందలేదని శ్రీ అన్వారి అన్నారు కాబట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా రూపొందించటానికి సమగ్రమైన కృషిచేయాలని ఆయన చెప్పారు.

ఈ నెల 12వ తేదీనుంచి మూడు దినాలపాటు గోష్ఠి జరిగింది.

ప్రారంభంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఎస్ ఎ రెడ్డి అతిథులకు స్వాగతం పలుకుతూ పలు అధికారులకు ఈ కార్యక్రమంలోని లోపాటులు తెలియవరచటానికి యిటువంటి గోష్ఠులు అత్యంతావశ్యకమని చెప్పారు.

అదిలాబాద్ జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ పి. శ్రీనివాసరావు పైగోష్ఠిలో వివరిస్తూ పాకేజి పథకం యొక్క ఉద్దేశాలు వివరించి, ప్రజలపైన దీని ప్రభావాన్ని వ్యక్తీకరించారు.

జిల్లాపరిషత్ కార్యదర్శి శ్రీ జియాద్దీన్ ఉపన్యసిస్తూ గ్రామసేవకులంటే దళ సభ్యుల సేవను వినియోగించుకోవాలని చెప్పారు. ఆయన యింకాయిలా అన్నారు: గ్రామాలలో ఉత్పత్తిని అధికతరం చేయటం ఈ వాలంటీర్ దళాల సభ్యుల ప్రధాన కర్తవ్యం. వారు తమ లక్ష్యాన్ని సాధించటానికి యిది ఒక వరం ప్రాయమైంది. రైతులకు వారు తోడ్పడి ఈ పథకాన్ని విజయవంతంగా అమలు పరచటానికి దోహదం కల్గించాలి.

ఈ పర్యాలోచనకు విస్తృత వ్యాప్తి కలిగించటానికి దృశ్య, శ్రవ్య సాధనాలు విరివిగా ఉపకరిస్తాయని జిల్లా ప్రజాసంబంధాల అధికారి శ్రీ భాస్కరాచారి చెప్పారు.

హుజూరాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి, జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ లక్ష్మీనరసింహారావు వ్యవసాయశాఖ పబ్లిసిటి ఆఫీసరు శ్రీ జి. సత్యనారాయణ ప్రభృతులు ఈ గోష్ఠిలో ప్రసంగించారు.

బ్లాక్ డెవలప్‌మెంటు అధికారులు సమితి అధ్యక్షులు, ఎం.ఎల్.ఎ.లు అభ్యున్నతి కాముకులైన రైతులు వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులు పైగోష్ఠిలో పాల్గొన్నారు.

మూడు దినాలపాటు జరిగిన ఈ గోష్ఠి కార్యక్రమంలో గంగాధర జిలా సమాచార కేంద్రమువారు చిన్న పర్యాటకులు ఏర్పాటు చేశారు గంగాధర వద్ద ఫిలిం ప్రదర్శనం జరిపారు.

ఈ గోష్ఠి కాలంలో వ్యవసాయశాఖ డైరెక్టరు తొన్నల పరిశోధనా కేంద్రాన్ని పరిశీలించారు. వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారుల బ్లాక్ డెవలప్‌మెంటు ఉద్యోగుల సమితి అధ్యక్షుల సమావేశంలో అయన ఉపన్యసించారు. సుల్తాన్ బాద్, గర్రెపల్లి, పెద్దపల్లి గామాలలో అమలుజరుపుతున్న ప్యాకేజి పథకాన్ని ఆయన దర్శించారు వర్గపల్లిలో 200 యకరాల భూమిపొలాల్లో, వ్యవసాయశాఖ సిబ్బంది "ఎండిన" చల్లి మొక్కలను రక్షిస్తున్న క